# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 23-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:258 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## భారత్‌పై పాకిస్థాన్ ఆరోపణలు

తమ దేశానికి, పాకిస్థాన్‌కు మధ్య జరుగుతున్న సరిహద్దు ఘర్షణల వెనుక భారత్ హస్తం ఉందంటూ పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను ఆఫ్ఘనిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఆ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, అర్థరహితమని కొట్టిపారేసింది. ఈ క్లిష్ట సమయంలో భారత్‌తో తమ సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని స్పష్టం చేస్తూ పాకిస్థాన్‌కు గట్టి షాక్ ఇచ్చింది.








### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రంగంలోకి

# కేసీఆర్

- నేడు ముఖ్య నేతలతో కీలక సమావేశం
- జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై దృష్టి సారించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- ఎన్నికల ప్రచారంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్న గులాబీ బాస్
- సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ పట్టుదల
- క్షేత్రస్థాయిలో కేసీఆర్ ప్రచారంపై కొనసాగుతున్న సందిగ్ధత

హైదరాబాద్,అక్టోబర్22,(నిజం చెప్తుతాం)

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికను బీఆర్ఎస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పార్టీ అధినేత కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగి, ఎన్నికల వ్యూహరచనపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా రేపు తన ఫామ్‌హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో ఆయన కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీలో ఉపఎన్నిక ప్రచార సరళిపై చర్చించి, నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ సిట్టింగ్ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవాలని బీఆర్ఎస్ పట్టుదలగా ఉంది.

### ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని

# రెండేళ్లలో పూర్తి చేయాలి

## ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనాల నిర్మాణాలపై సీఎం సమీక్ష

- అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలి
- తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు
- ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలి
- ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించాలి
- నిర్మాణాలపై 24%7 ఆ అధికారి పర్యవేక్షించేలా పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించాలి



హైదరాబాద్,అక్టోబర్22,(నిజం చెప్తుతాం)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు తెలిపారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, ఆసుపత్రి నిర్మాణ పనుల వేగవంతానికి వైద్య ఆరోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులతో వెంటనే ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రతి పది రోజులకోకసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని చెప్పారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యాక అక్కడి బందోబస్తు, ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు.ఆసుపత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలని ఆర్ అండ్ బీ అధికారులకు వెల్లడించారు.




### రూపాయికి ఆర్బీఐ

# రక్షణ కవచం

- రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు రంగంలోకి ఆర్బీఐ
- ఆగస్టులో 7.69 బిలియన్ డాలర్లను విక్రయించిన కేంద్ర బ్యాంక్
- భారత కరెన్సీలో దీని విలువ సుమారు రూ. 67 వేల కోట్లు

అంతర్జాతీయ పరిణామాలు, అమెరికా కఠిన నిర్ణయాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండగా నిలిచింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత పడిపోకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారు రూ. 67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది.



### పరవళ్లు తొక్కుతున్న తిరుపతి

# కపిలతీర్థం

- శేషాచలం అడవుల నుంచి భారీగా చేరుతున్న వరద నీరు
- తిరుమల భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా మారిన జలధారలు
- సెల్ఫీలు, ఫొటోలతో సందర్శకుల సందడి

అక్టోబర్22,(నిజం చెప్తుతాం)

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుపతిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కపిలతీర్థం జలకళను సంతరించుకుంది. శేషాచలం అటవీ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో ఇక్కడి జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తోంది. కొండలపై నుంచి ఉద్ధృతంగా జాలువారుతున్న జలధారలు చూపరులకు కనుల పండుగ చేస్తున్నాయి.

### కేరళ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు

# తప్పిన ప్రమాదం

- కొచ్చి స్టేడియంలో బురదలో కూరుకుపోయిన హెలికాప్టర్
- నాలుగు రోజుల పర్యటనలో భాగంగా జరిగిన ఘటన



న్యూఢిల్లీ,అక్టోబర్22,(నిజం చెప్తుతాం)

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కేరళ పర్యటనలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఆమె ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్ సమయంలో బురదలో కూరుకుపోవడంతో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అయితే, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తేవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.వివరాల్లోకి వెళితే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నాలుగు రోజుల పర్యటన నిమిత్తం కేరళలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఇవాళ ఆమె శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకోవాల్సి ఉంది.

# ఏపీ ఇంటర్ విద్యార్థులకు గుడ్ న్యూస్

- ఇంటర్ సైన్స్ విద్యార్థులకు పాస్ మార్కుల్లో అర మార్కు సడలింపు

అమరావతి,అక్టోబర్22,(నిజం చెప్తుతాం)




ఏపీలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యా మండలి శుభవార్త అందించింది. ఈ విద్యా సంవత్సరం నుంచి ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను అమలు చేస్తున్న నేపథ్యంలో పరీక్షా విధానంలో పలు కీలక సంస్కరణలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రాక్టికల్స్ ఉన్న సైన్స్ సబ్జెక్టుల రాత పరీక్షల్లో అర మార్కు సడలింపు ఇస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

### ఇద్దరు పిల్లల నిబంధన రద్దుకు


# రంగం సిద్ధం

- స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపునకు వేగంగా అడుగులు
- నేడు కేబినెట్ సమావేశంలో తుది నిర్ణయానికి అవకాశం
- ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ చేయనున్న తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,అక్టోబర్22,(నిజం చెప్తుతాం)




తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారికి ప్రభుత్వం శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు అనర్హులు అనే 30 ఏళ్ల నాటి నిబంధనను తొలగించేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు గురువారం జరగనున్న కేబినెట్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుని, ఆర్డినెన్స్ జారీ చేయాలని భావిస్తోంది. ఈ ప్రక్రియ పూర్తయితే, రానున్న పంచాయతీ ఎన్నికల నుంచే ఈ కొత్త విధానం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.




### అడిలైడ్‌లో కోహ్లీకి తిరుగులేని

# రికార్డు

- ఆస్ట్రేలియాతో తొలి వన్డేలో విఫలమైన రోహిత్, కోహ్లీ
- ఏడు నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం


ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో తీవ్రంగా నిరాశపరిచిన టీమిండియా సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మపై అందరి దృష్టి నిలిచింది. ఏడు నెలల సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగిన ఈ దిగ్గజాలు పెర్త్‌లో విఫలమైనప్పటికీ, రేపు అడిలైడ్ వేదికగా జరిగే రెండో వన్డేలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు.

### ఉగ్రవాదంపై కలిసి

# పోరాడదాం

- వైట్‌హౌస్‌లో దీపావళి వేడుకలు జరిపిన ట్రంప్
- ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడానన్న అమెరికా అధ్యక్షుడు
- రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గిస్తామని మోదీ హామీ ఇచ్చారని వెల్లడి

అక్టోబర్22,(నిజం చెప్తుతాం)



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీతో తాను ఫోన్‌లో మాట్లాడానని, పలు కీలక అంశాలపై ఆయన హామీ ఇచ్చారని ట్రంప్ ప్రకటించగా, అలాంటి ఫోన్ కాల్ ఏదీ జరగలేదని భారత ప్రభుత్వం స్పష్టం చేయడంతో గందరగోళం నెలకొంది.




### యూపీఐ చెల్లింపుల్లో

# ఆల్-టైమ్ రికార్డ్

- పండగ సీజన్‌లో భారీగా పెరిగిన యూపీఐ లావాదేవీలు
- రోజుకు సగటున రూ. 94,000 కోట్లకు చేరిన చెల్లింపులు

న్యూఢిల్లీ,అక్టోబర్22,(నిజం చెప్తుతాం)

పండగ సీజన్ కావడంతో డిజిటల్ చెల్లింపులు సరికొత్త శిఖరాలకు చేరుకున్నాయి. ముఖ్యంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలు మునుపెన్నడూ లేనంతగా పెరిగి ఆల్-టైమ్ రికార్డులను సృష్టిస్తున్నాయి. దీపావళి కొనుగోళ్ల జోరుతో యూపీఐ చెల్లింపుల వ్యవస్థ సరికొత్త మైలురాళ్లను అధిగమించింది.

# సోయా పంట కొనుగోలు చేయాలంటూ రోడ్డెక్కిన రైతులు



నేరడిగొండ అక్టోబర్ 22(నిజం న్యూస్, ప్రతినిధి ):అదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ వద్ద రైతులు ధర్నా చేపట్టారు.సోయా పంట చేతికొచ్చిన సోయా పంట గత 20 రోజుల నుండి స్థానిక మార్కెట్ యార్డ్ లో తేమ శాతం లేకుండా ఆరబెట్టి మార్కెట్ యార్డు లో సోయా పంట నిల్వలు పేరుకపోవడంతో కనీసం మార్కెట్ యార్డ్ లో కూడా సోయా పంట తీసుకువద్దమన్న కూడా స్థలం కూడా లేదని ప్రభుత్వం ఒకపక్క రైతు ప్రభుత్వం అంటూ మోసాలు చేస్తుందని ఈ రోజు కనీసం పండించిన పంట అమ్ముకుందామన్నా కూడా కనీసం ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆరుగాలం కష్ట పడి పండించిన పంట అమ్ముకుందమన్న కూడా ప్రభుత్వం కొనుగోలు చేపట్టడం లేదని ఒక పక్క రబీ కి పంట సాగు చేయాలో లేక సోయా పంట కోసం రాత్రింబవళ్ళు మార్కెట్ యార్డు లోనే వుండవలసి వస్తుందని వెంటనే సోయా పంట ను కొనుగోలు చేయాలని రైతులు డైమండ్ చేశారు. మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్ మాట్లాడుతూ సోయా పంట కొనుగోలు చేయాలని అదే విధంగా అకాల వర్షాల వల్ల పంట దిగుబడి రాలేదని నష్ట పోయిన ప్రతి రైతుకు 10 వేల రూపాయల సహాయం తో పాటు వరి పంట కు ఏవిధంగా అయితే 500 రూపాయలు బోనస్ ఇస్తుందో అదే విధంగా మా ప్రాంతంలో పండిస్తున్న , పత్తి,సోయా ,మొక్క జొన్న పంటకు కూడా 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇందులో మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నాణ్యతతో చేపట్టాలి

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 22 (నిజం చెపుతాం)నిర్మల్ గ్రామీణ మండలంలోని నాగ్నాయిపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనం పనులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భవన నమూనా మ్యాపులను పరిశీలించి, అవసరమైన సవరణలపై సూచనలు చేశారు.భవన నిర్మాణం నాణ్యవంతంగా, సమయానికి పూర్తి కావాలని, సరిపడినంతమంది కూలీలను నియమించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ప్రదేశం కేటాయించాలన్నారు. భవనం చుట్టూ హద్దుల గుర్తులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి భవనాలు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతను పెంపొందించేందుకు చేపట్టిన ప్రాధాన్యమైన కార్యక్రమమనికలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ పనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు.అనంతరం కలెక్టర్ పట్టణంలోని బంగాల్‌పేట్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతోందని, పనులను నాణ్యవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దశలవారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని, అధికారులు పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగించాలని కలెక్టర్ అన్నారు. నిరుపేద లబ్ధిదారుల తమ సొంత ఇంటి కలను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.= ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ చందు జాదవ్, డీఈ తుకారం రాథోడ్, ఏఈఈ చందన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు ప్రభాకర్, రాజు, ఎంపీడీవో గజానన్, హౌసింగ్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం మండల అధ్యక్షుడిగా కందుల రమేష్ నియామకం !!

**జన్నారం,అక్టోబర్ 22,(నిజం చెపుతాం న్యూస్)**



జన్నారం మండలంలోని దేవునిగూడా గ్రామానికి చెందిన కందుల రమేష్ ను బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షుడిగా బుధవారం నియమిస్తూ జిల్లా బీజేపీ అధ్యక్షులు రితీష్ రాథోడ్ ఉత్తర్వులు జారీ చేశారు.పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి ఆయనని బీజేవైఎం మండల అధ్యక్షుడిగా నియమించిన రితీష్ రాథోడ్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో భాధ్యతలు అప్పజెప్పిన జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ కి సహకరించిన మండల నాయకులకు,కార్యకర్తలకు రుణపడి ఉంటానని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేస్తానన్నారు.

# సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం






ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 22 (నిజం చెపుతాం)పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా,జానకీ షర్మిల ఆదేశాల మేరకు బుధవారం సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ పోలీస్ స్టేషన్ పని చేయు విధానం,పోలీస్ సిబ్బంది యొక్క రోజు వారి విధులపై,మరియు పోలీస్ స్టేషన్ లో ఉపయోగించు సాంకేతిక పరికరాల పైన,పోక్సో, మోటర్ వెహికల్.వివిధ చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగింది..ఈ కార్యక్రమంలో సారంగాపూర్ పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, ఆకాష్, రవి, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల సారంగాపూర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కొమురం భీమ్ విగ్రహం వద్ద కొమురం భీమ్ జయంతి

**- జయంతి సందర్బంగా నివాళులు అర్పించిన రాంజీ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు న్యాయవాది పంద్రం శంకర్**



నేరడిగిగొండ అక్టోబర్ 22(నిజం న్యూస్, ప్రతినిధి )::ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లో నిరంకుశత్వానికి, దమననీతికి ఎదురు నిలిచి "జల్-జంగల్-జమీన్" నినాదంతో గిరిజన హక్కుల కోసం పోరాడి తన ప్రాణాలను అర్పించిన మహోన్నత వీరుడు కొమురం భీమ్ జయంతి సందర్భంగా రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్. మరియు రాజ్ గోండ్ సేవా సమితి నాయకులతో కలిసి కొమురం భీమ్ విగ్రహం వద్ద కొమురం భీమ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అస్తిత్వ పోరాటాలకు కొమురం భీమ్ ప్రతీక అని కొమురం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినదామే స్ఫూర్తి గా తీసుకొని ఆదివాసీ హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాజ్ గోండ్ సేవా సమితి ఉపాధ్యక్షులు రామేల్లి భోజన్న.బోథ్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వేశ్వర్ రావు. ఉపాధ్యక్షులు కుర్మే రాజన్న.బోథ్ మండల గౌరవ అధ్యక్షులు తొడసం గోపాల్. అధ్యక్షులు కనక అమృత్ రావు.ఉపాధ్యక్షులు మండాడి మోహన్ సలహా దారులు మండాడి రాము సభ్యులు ఆత్రం మోహన్, మాడవి కృష్ణ పాల్గొన్నారు.

# కొమురం భీమ్ జయంతి సందర్బంగా నివాళులు అర్పించిన భూక్య జాన్సన్ నాయక్

జన్నారం,అక్టోబర్ 22,(నిజం చెపుతాం న్యూస్)





నిరంకుశతత్వానికి, దమననీతికి ఎదురు నిలిచి "జల్-జంగల్-జమీన్" నినాదంతో గిరిజన హక్కుల కోసం పోరాడిన తన ప్రాణాలను అర్పించిన మహోన్నత వీరుడు కొమురం భీమ్ జయంతి సందర్భంగా మాజీ స్పీకర్ మధుసూదన్ చారి మరియు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మరియు బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులతో కలిసి తెలంగాణ భవన్ లో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అస్తిత్వ పోరాటాలకు కొమురం భీమ్ ప్రతీక అని బీఆర్ఎస్ హయాంలో,కేసీఆర్ నేతృత్వంలో కుమ్రం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే స్ఫూర్తిగా పాలన అందించారని వారి ఆశయాల సాధన దిశగా పయనించిందని ఎస్టీ గురుకులాలు, కాలేజీల సంఖ్య పెంచడం,అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించడం,సీఎంఎస్టీఈఐ స్కీం ద్వారా గిరిజన బిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం.కుమ్రం భీమ్ స్ఫూర్తిగా ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని కేసీఆర్ హయాంలో ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీమ్ పేరు పెట్టారని జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు చేశారని హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీమ్ పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించిన ఘనత కేసీఆర్ ది అని గుర్తు చేశారు.

# రక్తదాన శిబిరంలో పాల్గొన్న బ్లూ భీమ్ యూత్ సభ్యులు



తలమడుగు అక్టోబర్ 22(నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు మండల కేంద్రానికి చెందిన బ్లూ భీమ్ యూత్ సభ్యులు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ పురస్కరించుకొని జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తాన్ని దానం చేశారు అనంతరం డియస్పి జీవన రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు సామజిక సేవే లక్ష్యం గా ముందుకు వెళు _న్న బ్లూ భీమ్ యూత్ ను పలువురు అభినందించారు ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు శివ సతీష్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**- ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**



లోకేశ్వరం,అక్టోబర్ 22 (నిజం చెపుతాం) రైతులు దళారులకు నమ్మి పంటను అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం కేంద్రంలో మార్కెట్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో బుధవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు శ్రమించి పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని, కనీస మద్దతు ధర క్వింటాల్ కు 2400 చొప్పున ఉంటుందని, రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఆయన కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ భోజన్న, ఎంపీడీవో సొలేమాన్ రాజ్,మండల అధికారులు, మండల నాయకులు మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 25,26తేదీలలో హైదరాబాద్లో ముప్పైయవ జపాన్ ఫెస్టివల్



సోమాజిగూడ, అక్టోబర్22(నిజం చెప్తాం): స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్ వేదికగా ఈ నెల 25,26 తేదీలలో ముప్పై వ హైదరాబాద్ జపాన్ ఫెస్టివల్ ను నిర్వహించనున్నట్లు హైదరాబాద్ జపాన్ అసోసియేషన్ చైర్మన్ హెచ్. పురుటా తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నా రా జపాన్ హబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టెక్నో క్రాట్ వ్యవస్థాపకుడు డాక్టర్ బోడుపల్లి రామభద్ర తో కలిసి మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు, భారత, జపాన్ మధ్య సాంస్కృతిక మార్పిడి, పరస్పర అవగాహనా, ఆర్థిక సహకారాన్ని ప్రోత్సహించే విధంగా ఈ ఉత్సవం ఉండనుందని తెలిపారు. ఇది జపనీస్ కుటుంబాలకు, భారత సంస్కృతి, సంప్రదాయాలను పరస్పరం పంచుకోవడానికి ఈ వేడుకలు వారధిగా నిలుస్తాయని అన్నారు. ఈ వేడుకలలో ముఖ్య అతిధిగా జపాన్ జనరల్ కౌన్సిల్ మియాటా కెంజి హాజరవనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హిదె, నాగనాథ్, మసాయు షీ కీ హింవే తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి కార్యాలయం ముందు కాంట్రాక్టర్ల నిరసన..

సోమాజిగూడ, అక్టోబర్ 22(నిజం చెప్తాం): పెండింగ్ లో ఉన్న చిన్న కాంట్రాక్టర్ల బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆర్ అండ్ బి కార్యాలయం ముందు కాంట్రాక్టర్లు నిరసనకు దిగారు. ఏళ్ల తరబడి బిల్లులు చెల్లించకపోవడంతో తమ జీవితాలు అగమ్య గోచారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి బిల్లులు చెల్లించలేదని మండిపడ్డారు. ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయం ముందు తెలంగాణ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బైఠాయించి బిల్లులు చెల్లించాలంటూ నినాదాలు చేశారు. తమ భార్యల ఆభరణాలను తాకట్టుపెట్టి పనులు చేసినా ప్రభుత్వానికి కనికరం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి బిల్లులు చెల్లించాలని మొరపెట్టుకుంటున్న ప్రయోజనం లేకుండా పోతుందని మండిపడ్డారు. చిన్న కాంట్రాక్టర్ల దుస్థితిని గుర్తించి తక్షణమే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో శంకరయ్య, రామ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# మాడ్గులలో నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**- తాహసిల్దార్ వినయ్ సాగర్..**



మాడ్గుల అక్టోబర్ 22 (నిజం చెపు తాం): మండల పరిధిలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి,కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ లో కాల్వకు భూములు కోల్పోయిన రైతులకు నేడు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తాసిల్దార్ వినయ్ సాగర్ చెప్పారు. చెక్కులు మంజూరైన లబ్ధిదారులు గురువారం మధ్యాహ్నం 2 గంటలకు రైతు వేదిక భవనంలో జరిగే సమావేశానికి విధిగా హాజరై చెక్కులను పొందగలరని తాహసిల్దార్ వినయ్ సాగర్ సూచించారు.

# అక్రమ భూ విక్రయాలను తక్షణమే అడ్డుకోవాలి

సోమాజిగూడ, అక్టోబర్ 22(నిజం చెప్తాం): కోట్లాది రూపాయల విలువైన భూములను అక్రమంగా విక్రయించాలని ప్రయత్నిస్తున్న వారిని నిలువరించి భూ అన్యాక్రాంతాన్ని అడ్డుకోవాలని కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ మాజీ చైర్మన్ సయ్యద్ బద్రుద్దీన్ ప్రభుత్వాన్ని కోరారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గుమ్మడిదల లో కోపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ బాలానగర్ కు చెందిన 161 ఎకరాల భూమి ఉందని అన్నారు. సదరు భూమిని ప్రస్తుత డైరెక్టర్లు అక్రమంగా విక్రయించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారని ఆరోపించారు. సొసైటీ సభ్యులకు చెందాల్సిన భూమిని ఓ ప్రైవేటు రియల్ ఎస్టేట్ సంస్థకు గజానికి కేవలం 669 రూపాయల చొప్పున విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. సదరు భూమిపై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం 2005 లో స్టేటస్కో విధించగా దానిని ధిక్కరించి జిల్లా కోపరేటివ్ అధికారి విక్రయాలకు అనుమతించడం ఏమిటని ప్రశ్నించారు. 500 కోట్లకు పైగా పలికే



భూమిని అతి తక్కువ ధరకే విక్రయించడం పై నిలదీశారు. ఈ అంశంపై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం సుమోటోగా కేసును స్వీకరించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆదేశించడంతోపాటు కోట్లాది రూపాయల భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు అఖీల్ అహ్మద్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపిలు బంద్‌లో పాల్గొని చేతులు దులుపుకుంటే సరిపోదు

**- కాంగ్రెస్, బిజెపి నేతల పోరాటం ఎవరిమీద?**
**- బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్, బిజెపిల ప్రజా ప్రతినిధులు తమ పదవులకు రాజీనామా చేయాలి.**
**- ఎన్డీఏ, ఇండియా కూటమి కలిసి పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ చేపట్టాలి**



సోమాజిగూడ, అక్టోబర్ 22(నిజం చెప్తాం): బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం తక్షణమే రాజ్యాంగ సవరణ చేపట్టకపోతే వచ్చే నెల 24న కాంగ్రెస్, బిజెపి రాష్ట్ర కార్యాలయాల ముందు గాంధీగిరి (శాంతియుత ధర్నా)చేపడతామని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి. రాజారాం యాదవ్ ప్రకటించారు. కాంగ్రెస్, బిజెపిలు బంద్ లో పాల్గొని చేతులు దులుపుకుంటే సరిపోదని.. తమ పోరాటం ఎవరి మీదో చెప్పాలని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల రక్షణకు రాజ్యాంగ సవరణ ఒకటే మార్గమని, దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీనికోసం కాంగ్రెస్ బిజెపిలోని బీసీ ప్రజా ప్రతినిధులు ( ఎంపీలు) తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు. రాజీనామా చేయకపోతే ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు. అగ్రవర్ణ పేదల కోసం రాత్రికి రాత్రే ఆర్డినెన్స్ తెచ్చి.. 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన బీసీ ప్రధాని నని చెప్పుకునే మోడీ, బీసీల పట్ల ఎద్దుకింత నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ సోదరులకు మాదిరిగానే ఆర్టికల్ 15, 16లలో సబ్ క్లాస్ 7 చేర్చడం ద్వారా బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంటులో ఎన్డీఏ, ఇండియా కూటమి కలిస్తే బీసీ రాజ్యాంగ సవరణ అసాధ్యం ఏమీ కాదన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేంత వరకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జెండాలు, అజెండాలు పక్కనపెట్టి సబ్బండ వర్గాలు ఒక్కటైనట్టుగానే.. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని రాజారాం యాదవ్ విజ్ఞప్తి చేశారు. దీనికోసం బీసీ ప్రజలు, బీసీ నాయకులు, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు, సంఘాలు, కుల సంఘాలు ఏకతాటిపైకి వచ్చి.. పోరాటం చేయాలని రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పీట్ల శ్రీధర్, యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారోజు రత్నయ్య చారి, బీసీ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మేకల కృష్ణ, యాదవ కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొప్పాలి వెంకటేష్ యాదవ్, ఎంబిసి కులాల రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మల వీరన్న, శ్రీశైలం యాదవ్, కోమాకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ కోఆర్డినేటర్‌గా ఎన్నికైన ప్రీతమును కలిసిన కాంగ్రెస్ నాయకులు

మాడ్గుల అక్టోబర్ 22 నిజం చెపుతాం): ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం నేషనల్ కోఆర్డినేటర్ గా ప్రస్తుతం రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా కొనసాగుతున్న నగారి గారి ప్రియతమను రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పాండి పెంటయ్య, రంగారెడ్డి జిల్లా ఎస్సీ



సెల్ ఉపాధ్యక్షులు గ్యార నరసింహ, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్, పెద్ద అంబర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు యశస్విన్, వీరితో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం నేషనల్ కోఆర్డినేటర్ నగారి గారి ప్రీతంను శాల్వాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# జిపి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**- టంగుటూరి నరసింహారెడ్డి**

షాద్నగర్ అక్టోబర్ 22 (నిజం చెపుతాం)బీబిసి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని జిల్లేడు చౌదరిగుడా మండల ఎం పి డి ఓ అఫీస్ ముందు దర్న చేసి ఎంపిడిఓ ప్రవీన్ కూమార్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు 3నెలలుగా వేతనాలు రావడం లేదు ఎమితీని పనిచేయాలో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు కనీస వేతనాలు లేవు పీఎఫ్ ఇఎస్ఐ ఇన్సురెంస్ కూడా లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కనీస సౌకర్యాలు బూట్లు బ్లౌజులు సబ్బులు నునేలు కూడా ఇవ్వడం లేదు అని అన్నారు వేంటనే పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనియెడల ఆందొళన కారిక్రమాలు నీర్వహిసాం అని ఆయన హెచ్చరించారు



ఈ కారిక్రమంలో కారొబార్లు గోపాల్ రమేష్ రవి జిపి కార్మికులు పాపయ్య కీష్టయ్య మల్లేష్ చేన్నయ్య పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు...

# పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్బంగా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

నేరడిగొండ అక్టోబర్ 22(నిజ%శీ% న్యూస్, ప్రతినిధి):ఆదిలాబాద్ జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించారు. బోథ్ మండలంలోని పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా బోథ్ సి ఐ వెంకటేశ్వర్లు. ఎస్ ఐ సాయి. ద్వారా బోత్ పోలీస్ స్టేషన్ సిబ్బంది. 1)రాహుల్ 2) కళ్యాణ్ 3) మహఫీజ్ మరియు బోథ్ మండలంలోని యువకులు జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ లోరక్తదానం చేశారు. మనిషికి మనిషి ఏ దానం చేయకపోయిన పరవాలేదు కాని ప్రాణదానం కోసం కాస్త రక్తాన్ని దానం చేయడం వల్ల ఒక్క ప్రాణం నిలబడుతుందని జిల్లా ఎస్పీ అన్నారు..యువత చేడు వ్యసనాలకు బానిస కాకుండా తల్లిదండ్రుల కళలను సహకారం చేయాలని తెలిపారు.



# పేదల బతుకులతో ఆటలాడు తున్న సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం





**- బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వైఎస్ఆర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్ 22 నిజం చెపుతాం మేడ్చల్ నియోజకవర్గం ఎదులాబాద్ గ్రామంలో టర్పాలిన్ షిట్ల కింద గుడిసెలో జీవనాన్ని సాగిస్తున్న పెంటయ్య అనే రోజువారీ కూలి గుడిసెను సందర్శించిన ఈ సందర్భంగా ఆయన అధికారులు అధికార పార్టీపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు భార్య కూలి పని కళాశాల విద్యను చదువుతున్న ఇద్దరు పిల్లలతో చిన్న పూరి గుడిసెలో బతుకీడుస్తున్న కుటుంబ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది గత భారాస నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల హయంలో సొంత ఇంటి కొరకు అప్లికేషన్ల మీద అప్లికేషన్లు పెట్టినా నాయకులు అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ప్రయోజనం శూన్య%శీ% ముఖ్యమంత్రుల చుట్టూ పైరవీల కొరకు తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులు ఇటువంటి పేద కుటుంబ దుర్భర పరిస్థితిని చూసి సిగ్గు తెచ్చుకోవాలి ప్రజా ధనంతో జీతాలు తీసుకుంటున్న అధికారులు కనీస ఇంగితం మరిచి పేద కుటుంబాలకు న్యాయం చేయకపోవడం అన్యాయం ఇప్పటికైన కళ్ళు తెరిచి పెంటయ్య కుటుంబానికి సొంత ఇల్లు మంజూరు చేయాలి ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాజేష్ మురళి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# శ్రీనగర్ కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారం

**- ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిద్ర డివిజన్ కమిటీ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 22 నిజం చెపుతాం శ్రీనగర్ కాలనీ 2/%దీ% లైన్ ప్రజల అభ్యర్ధన మేరకు 20సంవత్సరాల నుండి అంధకారంలో నివసిస్తు 100మీటర్ల దూరం నుండి కరెంటు తీగలు లాకొని ఇబందిపడ్తున్న సమయంలో , విద్యుత్ దీపాలు లేక గల్లీ మొత్తం అంధకారంగా మారిన సమయాన గల్లీ ప్రజలకు అండగా నిలుస్తూ, విద్యుత్ అధికారులతో మాట్లాడి ఒక్క నెల వ్యవధి లో విద్యుత్ స్థంబాలు కేబుల్స్ విద్యుత్ దీపాలు ఏర్పాటు ఏర్పాటు చేయించిన ఉ



ప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర బీజేపీ మాటల ప్రభుత్వం కాదు ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వం అని మరోసారి నిరూపించు కుందని అధ్యక్షులు మర్నేని ఫనీంద్ర అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ బిజెపి సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా కోశాధికారి దువ్వల రమేష్ కాలనీ వాసులు అరుణ, సుజాత, సరస్వతి, మహేష్, మల్లేష్, నవీన్, శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు

# మానవ హక్కుల పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

**- డాక్టర్ డిగ్గే బాబు**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి అక్టోబర్ 22(నిజం చెపుతాం)మానవ హక్కుల పరిరక్షణకు అందరూ కృషి చేయాలని తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డాక్టర్ డిగ్గే బాబు అన్నారు. బుధవారం నారాయణఖేడ్ కు వచ్చిన సందర్భంగా ఆయనను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి తన హక్కులను మాత్రమే కాకుండా ఇతరుల హక్కులను కూడా గౌరవించాలి, సమాజంలో మానవ హక్కుల పరిరక్షణకు అందరూ చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్



జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి.ఓంప్రకాష్, ఖైసర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట జూదం ఆడిన వారికి చట్ట ప్రకారం శిక్ష తప్పదు ఎస్సై శివకుమార్

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ అక్టోబర్ 22 మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో మగ్దంపూర్ గ్రామ విలేజ్ లో పేకాట జూదం రెండు చోట్ల ఆడుతున్నారని సమాచారంతో నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ పోలీస్ సిబ్బందితో పేకాట స్థావరాలపై దాడి చేయడం జరిగింది మగ్దంపూర్ గ్రామంలో పేకాట వాడుతున్న ఒక్కచోట ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి మూడు మొబైల్ ఫోన్లను నగదు 3220 రూపాయలను 52 పేకాట ముక్కలను వారి నుండి స్వాధీనం చేసుకోవడం జరిగింది మరొకచోట ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి రూపాయలు 2080 నగదు 52 పేక ముక్కలను 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేయడం రెండుచోట్ల వారిపై వేరు వేరు కేసులు నమోదు చేయడం జరిగింది మరియు ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ ఉమ్మడి నిజాంసాగర్ మండల




కేంద్రంలో పేకాట జూదం వాడినరంటే ఎవ్వరైనా సరే ఎంతటి వారైనా సరే చట్ట ప్రకారం శిక్ష అనుభవించవలసింది మరియు నిజాంసాగర్ మండల మహమ్మద్ నగర్ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా పేకాట జూదం ఆడినరంటే నాకు సమాచారం ఇయ్యండి నిజాంసాగర్ ఎస్సై శివకుమార్

# ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే....





చర్ల అక్టోబర్ 22 (నిజం చెపుతాం) చర్ల మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో (పీహెచ్) నందు నూతనంగా ఆపరేషన్లు మొదలైన సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు సందర్శించారు...అక్కడున్న పరిస్థితులను స్వయంగా వైద్యులు మరియు రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక డాక్టర్ గా మొదలైన నా ప్రస్తావనం ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టానని నేడు ఎమ్మెల్యేగా గెలిచే చర్ల మండల కేంద్రానికి ఆదునిక వైద్యం తీసుకురావడం ఆనంద ఉందన్నారు...డెంటల్ వైద్య సేవలను ఎమ్మెల్యే ప్రారంభించారు. డెంటల్ సంబంధించిన సమస్యలు ఉంటే ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.....ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిబాబు స్థానిక



వైద్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొమురం భీం జయంతి వేడుకలు

చర్ల,అక్టోబర్ 22(నిజం చెపుతాం)చర్ల మండల కేంద్రంలో కొమరం భీమ్ 125 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.... ఈ కార్యక్రమానికి చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు.ముందుగా కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు అనంతరం జెండా ఎగరవేశారు.కొమరం భీమ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.నాడు కొమరం భీం పోరాటాలే నేడు ఆదివాసి సమాజానికి దిక్సూచిగా ఉన్నాయని పేర్కొన్నారు... ఆదివాసి జేఏసీ అధ్యక్షులు తాటి రామకృష్ణ మాట్లాడుతూ రాబోయే కాలంలో కొమరం భీమ్ స్ఫూర్తిగా యువత ఉద్యమించి ఆదివాసి చట్టాలను కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయక్ పోడ్ సంఘం రాష్ట్ర నాయకులు పున్నం రామకృష్ణ, ఆదివాసి హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఇరుపారాజు దొర, మాజీ ఎంపీటీసీ పద్మ ఆదివాసి నాయకులు గొంది లీల ప్రసాద్ మాజీ ఎంపీటీసీ గొంది ముయ్యన్న గోండ్ వాన సంక్షేమ పరిషత్ జిల్లా



వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ తుడుం దెబ్బ మండల నాయకులు సోడి అనిల్. తాటి శ్రీను. కనితి శ్రీను. తిప్పాపురం మాజీ సర్పంచ్ కారం కన్నారావు. రాజ్ కుమార్. అనిల్ కుమార్. యాలం నరసింహారావు వేల్పుల శివ ఆదివాసి అడ్వకేట్ ఫోరం పర్శిక సోమరాజుదొర, సున్నం రమేష్ అడ్వకేట్,సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు గారు తదితరులు పాల్గొన్నారు......

# ప్రజలకు దోమకాటు ద్వారా వచ్చే బోధకాలు వ్యాధిపై ఆరోగ్య అవగాహన సదస్సు

పాలేరు, గోకినపల్లి (నిజం చెపుతాం న్యూస్ ) అక్టోబర్ 22. ప్రజలకు దోమ కాటు ద్వారా వచ్చే బోధకాలు వ్యాధి పై ఆరోగ్య అవగాహనా కల్పించడం ఎంతో అవసరమని మండల వైద్యాధికారి అంకం అరుణాదేవి అన్నారు.ఫైలేరియా బోధకాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు. మంగళవారం, బుధవారం వైద్యాధికారి ఆధ్వర్యంలో ముదిగొండ మండలం గోకినేపల్లి లో బోధకాలు పైలరియా వ్యాది నిర్ధారణ పరీక్ష్యలు రాపిడ్ టెస్ట్ కిట్ స్ట్రిప్ వ్యాధి నిర్ధారణ పరీక్ష్యలు నిర్వహించారు.ఈ పరీక్ష్యలు ప్రభుత్వము వారి ఆదేశానుసారం గుర్తించబడిన ఇండ్ల లో మాత్రమే ఈ పరీక్ష్యలు నిర్వహించిన తరువాత వ్యాధి నిర్ధారణ అయినట్లుయితే వారికీ చికిత్స అందించబడునని తెలిపారు.మొత్తం 105 మందికి రాపిడ్ పరీక్ష్యలు చేశారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం లో ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, సి యచ్ ఓ మధుసూడణరావు, సూపర్



వైజర్ లు లత, పద్మావతి, యమ్ యల్ యచ్ పి లు ప్రవీణ్, దేవేందర్, డబ్ల్యూ యచ్ ఓ మనిటర్ ఝాన్సీ, ఏ యన్ యమ్ మమత, కుమారి, ఆశాలు పాల్గొన్నారు.

# చిరకాల కల నెరవేరిన వేళ...

**- ముత్తారం-మున్నేరు బీటీ రోడ్డుతో రైతుల ఇబ్బందులకు మోక్షం.**
**- రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభంలో పార్టీలకు అతీతంగా పాల్గొన్న ప్రజలు.**
**- రైతులకు రోడ్డు ఇచ్చిన బత్తిని వెంకటేశ్వరరావుతో రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం.**
**- ప్రజల పిలుపు,అజయ్ కృషి, బట్టి చొరవతో రోడ్డు ముందుడుగు.**
**హర్షం వ్యక్తం చేసిన రైతులు.**

పాలేరు, ముత్తారం. ( నిజం చెపుతాం న్యూస్ ) అక్టోబర్ 22.ముదిగొండ మండల పరిధిలోని ముత్తారం గ్రామం గల రైతుల పొలాలకు వెళ్లే రోడ్డు, ప్రజల పిలుపు, మల్లెల అజయ్ కృషి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చొరవతో మోక్షం కలిగి ఎన్నోనాళ్ళ కల నెరవేరింది. ముత్తారం ఎస్సీ కాలనీ నుండి మున్నేరు వరకు 2 కిలోమీటర్ల వ్యవది 2 కోట్ల 30 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం జరుగుతుంది. రైతుల ఇబ్బంది పడుతున్న తరుణంలో ఒకప్పుడు రైతులకు రోడ్డు ఇచ్చిన రైతు బత్తిని వెంకటేశ్వరరావు చేతుల మీదుగా రోడ్డ నిర్మాణ పనులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.ఈ రోడ్డ నిర్మాణంతో,రైతులతో పాటు, ముత్తారం రామాలయ ఆనవాలు కలిగిన జిలుగుల రాములవారు, ప్రతి



సంవత్సరం మహాశివరాత్రి జరిగే శివుడు దేవాలయం, శ్రావణమాసంలో గ్రామ ప్రజలు భక్తితో మొక్కే గురజాలమ్మ దేవాలయం, ఉండటంతో ప్రజలకు ఈ రోడ్డుతో సులువైన మార్గం రానన్నది. ప్రారంభ పనుల్లో భాగంగా చిరకాల కల నెరవేరుతున్న తరుణంలో రోడ్డుపై చొరవ చూపిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు, గ్రామ నాయకులకు ప్రజలు హర్షం తో పాటు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ బాబురామ్ రెడ్డి, మల్లెల అజయ్, నేలవెల్లి మదనయ్యా, మాజీ సర్పంచ్ తాళ్ల నాగయ్య, తుళ్లూరు జీవన్, ఊటుకూరి వెంకటేశ్వరరావు, పొదిల తిరపయ్య, కాకి వీరభద్రం, లంజపల్లి బుచ్చయ్య, కొప్పుల రామయ్య, లంజపల్లి బాబు, లంజపల్లి బాబు, కాలపొంగు శ్రీను, కొప్పుల ఉపేందర్, లంజపల్లి శ్రీను, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**

గరిడేపల్లి అక్టోబర్ 22 (నిజం చెపుతాం)ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలు వలన, పంట చేతికి వచ్చే సమయం లో పడుతున్న ఈ వర్షాల కారణంగా వరిపొలాలు మొత్తం పడిపోయి, రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయివున్నారని ప్రభుత్వం వెంటనే అధికారులతో సర్వే చేయించి, నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించి రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం రోజు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి, తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి, పెట్టుబడులకు పైసలు లేక, వడ్డీలకు అప్పులు తెచ్చుకొని పెట్టుబడులు



పెట్టి పంట పండించుకొని, ఇంకో 20 రోజులలో పంట చేతికి వస్తుందనే తరుణంలో అనుకోకుండా, ప్రకృతి కన్నెర్ర చేసి వర్షాలు పడటం వలన గరిడేపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో చాలా వరకు పంటలు నేలకొరిగి క్రింద పడినాయని ఆయన అన్నారు. గాలి వానకు పంట మొత్తం కింద పడటం వలన రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారని, పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రావనే బాధలో రైతులు ఉన్నారని, ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన పంట వివరాలను సేకరించి, పంట నష్టపోయిన రైతులను ఆదుకొని, ప్రభుత్వం రైతులకు తామున్నామనే భరోసా కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, రైతు సంఘం నాయకులు కట్టా నర్సింహారావు, కృష్ణ, యడ్ల అంజిరెడ్డి, ప్రతాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో ఘనంగా సదర్ ఉత్సవాలు..

**- సదర్ లోని దున్నపోతులకు స్వాగతం పలికిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..**

శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి విలేజ్ హనుమాన్ టెంపుల్, లింగంపల్లి దర్గా, గంగారాం, రాయదుర్గం, మాదాపూర్ మరియు పలు సదర్ ఉత్సవాలల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ , రాగం అభిషేక్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా సదర్ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. సదర్ లో డాన్స్ స్టెప్పులు వేసి ఉత్సాహపరిచిన కార్పొరేటర్. ఉత్సవాల్లో దున్నపోతులు చేసిన విన్యాసాలు ప్రేక్షకుల ను అలరించాయి.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... సదర్ పండుగ యాదవులచే ఘనంగా నిర్వహించబడే ఒక సాంస్కృతిక ఉత్సవమని, దీనిని ఇటీవల




తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందని అన్నారు. యాదవ సమాజం సదర్ పండుగను తమ పాడి పశువుల పట్ల భక్తి, వాటిపై ఆధారపడిన తమ జీవన విధానానికి ప్రతీకగా జరుపుకుంటారని వివరించారు. యాదవ సమాజానికి జీవనోపాధిగా ఉన్న పశువుల పట్ల వారి భక్తిని, గౌరవాన్ని తెలియజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ఎస్ ఎల్ వి డి సి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సాయి, కిరణ్ యాదవ్, సైదులు యాదవ్, సాయి, మల్లేష్ యాదవ్, ఆయా సదర్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో క్రైస్తవులను విస్మరించిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

సోమాజిగూడ, అక్టోబర్ 22(నిజం చెప్తాం): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ క్రైస్తవులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైనందుకు,క్రైస్తవ సంక్షేమాన్ని విస్మరించి, హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో క్రైస్తవులు బుద్ధి చెప్పాలని,స్వతంత్ర అభ్యర్థిని క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా బలపరిచిన వి ఎస్ స్టెల్లా బీసీసీ ని గెలిపించాలని క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా కోరింది. ఈ సందర్భంగా ఫ్రంట్ ప్రతినిధి జెరుషలేము మత్తయ్య మాట్లాడుతూ గత ఎన్నికల అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన క్రిస్టియన్ మైనార్టీ డిక్లరేషన్ ,కాంగ్రెస్ మేనిఫెస్టోలో పాస్టర్లకు జీతాలు ,క్రైస్తవుల రక్షణకు ప్రత్యేక చట్టం. క్రైస్తవులకు నామినేటెడ్ పదవుల్లో భాగస్వామ్యం వంటి ఏ ఒక్క హామీని రెండున్నర ఏళ్ళు గడిచినప్పటికీ తన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు.కేటాయించిన మేరకు క్రిస్టియన్ కార్పొరేషన్ కు నిధులు మంజూరు చేయకుండా, కేవలం 80 లక్షలు ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలు మాత్రమే చెల్లిస్తూ మొత్తం మైనారిటీ బడ్జెట్ ముస్లింలకు ఖర్చు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవ , దళిత క్రైస్తవ సమాజానికి తీరని అన్యాయం చేస్తుందన్నారు, అందుకే ఈ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఓటర్లు కుల మతాలకు అతీతంగా అందరూ క్రైస్తవులు, క్రైస్తవేతరులు మా క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి వి ఎస్ స్టెల్లా బీసీసీకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని జెరుషలేము మత్తయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ జెరుషలేము మత్తయ్య, ఓయూ క్రిస్టియన్ చైర్మన్ జేఏసీ గడ్డం అశోక్, ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సంఘాల సమాఖ్య వైస్ ప్రెసిడెంట్ ఓబులేష్,అన్వేషి టీవీ కోఆర్డినేటర్ మేడమ్ గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కే ప్రసాద్ జన్మదిన వేడుకలు..

శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ప్రముఖ సంఘ సేవకులు ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ జన్మదిన సందర్భంగా మియాపూర్ ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ లో ఆత్మీయుల, స్నేహితులమధ్య జన్మ దిన వేడుకలు కోలాహలంగా ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రసాద్ ను శాలువాలతో సత్కరించి, ఆయనచే కేక్ కట్ చేయించి పూల బొకేలు అందించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో అబ్బూరి పరమేశ్వర రావు,వంకినేని రవి,భాష,యలమంచిలి సురేందర్, కొమ్మినేని రాంబాబు, శేఖర్ నాయుడు, శివకోటి, మూర్తి, సుబ్బారావు, సుదుగుంట్ల ప్రసాద్, సుదలగుంట్ల శ్రీనివాస్, లీల ప్రసాద్, శ్రీధర్, యెడ్లపల్లి నాగేశ్వరరావు, సాయి, ఎం ఆర్ కే చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, అబ్బూరి పెద్దబాబు, సుదులగుంట్ల శ్రీకాంత్, రాజేష్, పవన్, కమలాకర్ రెడ్డి, తులసి, చిన్న, వంశీ, రాము, మహేష్, పవన్, పవన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చైతన్య, బాలు, రవి, సింహాచలం, అభిజిత్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని మరెన్నో ప్రజోపకరమైన విశిష్ట సేవలు ప్రజల కి ఆయన పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించాలి అని అభిలషించారు.



# జన చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం

హుజూర్ నగర్ అక్టోబర్ 22 నిజం చెపుతాం న్యూస్జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలోహుజూర్ నగర్ పట్టణంలోని సింధు హస్పటల్ లో సత్తెమ్మ అనే మహిళకి రెండు యూనిట్ల ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంగా కావాలి అని పేషెంట్ కుటుంబ సభ్యులు జనచైతన్య ట్రస్ట్ సభ్యులకి తెలియచేయడంతో, వెంటనే ట్రస్ట్ సభ్యులు స్పందించి ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ కోడిమెల లక్ష్మయ్య తో మాట్లాడి హాస్పిటల్ వద్దకు తీసుకెళ్లి ఒక యూనిట్ రక్తదానం చేపించడం జరిగింది సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి మాట్లాడుతూ... ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉంటే రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి. రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయస్థితిలో ఉన్న వారినీ కాపాడుకోవచ్చు, కష్టాల్లో ఉన్న వారిని కాపాడుకోవడం



మనిషి కనీస ధర్మం ఇది తెలుసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి రక్తదానం అనేది చాలా గొప్ప పని ఎందుకంటే మనం రక్తాన్ని సృష్టించలేం దానం మాత్రమే చేయగలం 11వ సారి రక్తదానం చేసిన కోడిమెల లక్ష్మయ్య గారినీ పేషెంట్ కుటుంబ సభ్యులు మరియు ట్రస్ట్ సభ్యులు ప్రత్యేకంగా అభినందనలు తెలుపడం జరిగిందిఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయొచ్చు రక్తదానం పట్ల యువతకు అవగాహనా కల్పిస్తూ ముందుకు సాగుతున్నాం అన్నారుఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి, పిల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్, నవీన్, కాశి విశ్వనాథ్ కె సాయి, జయంత్ తదితరులు పాల్గొన్నారు

# భారత్‌పై పాకిస్థాన్ ఆరోపణలు... తీవ్రంగా స్పందించిన ఆఫ్ఘనిస్థాన్

తమ దేశానికి, పాకిస్థాన్‌కు మధ్య జరుగుతున్న సరిహద్దు ఘర్షణల వెనుక భారత్ హస్తం ఉందంటూ పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను ఆఫ్ఘనిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఆ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, అర్థరహితమని కొట్టిపారేసింది. ఈ క్లిష్ట సమయంలో భారత్‌తో తమ సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని స్పష్టం చేస్తూ పాకిస్థాన్‌కు గట్టి షాక్ ఇచ్చింది.అల్ జజీరా వార్తా సంస్థకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆఫ్ఘనిస్థాన్ రక్షణ మంత్రి మహ్మద్ యాకూబ్ ఈ వ్యాఖ్యలు చేశారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

అక్టోబర్ 22 సూర్యాపేట (నిజం చెపుతాం) నీటిపారుదల ,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. సమాజంలో అతిపెద్ద సమస్యగా మారిన నిరుద్యోగ సమస్యను తమవంతుగా కొంతవరకైన తీర్చాలన్న ఉద్దేశంతో ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే నిమిత్తం హుజూర్‌నగర్ లో ఈ నెల 25 న్ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డీవోలు, తహసిల్దార్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎంపిడిఓలు, గ్రామ పాలనాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పోలీసు అధికారులతో జాబ్ మేళా పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు పిల్లల్ని కష్టపడి చదివిస్తున్నప్పటికీ ఉద్యోగావకాశాలు సరిగా లేకపోవడం, అవగాహన లేకపోవడం వల్ల వారికి ఉద్యోగ అవకాశాలు సరిగా రావడంలేదని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తమ వంతు ప్రయత్నంగా కొంతవరకైనా నిరుద్యోగ సమస్యను తీర్చాలన్న ఉద్దేశంతో సింగరేణి కాలరీస్ ,డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ సంయుక్త సహకారంతో 25న హుజూర్‌నగర్ లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. 250 వరకు కంపెనీలు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనున్నాయని,, గ్రామీణ ప్రాంతానికి వెళ్లి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో కంపెనీలు హుజూర్‌నగర్ కు వస్తున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు,గ్రామ పాలనాధికారులు, గ్రామ పోలీసు అధికారులు గ్రామంలోని నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో జాబ్ మేళాకు హాజరయ్యే విధంగా చూడాలని కోరారు. రాష్ట్రంలోని ప్రముఖ కంపెనీలన్నీ మన గడప దగ్గరకే వస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు .ఇప్పటివరకు ఈ జాబ్ మేళాకు 12500 మంది రిజిస్టర్ చేసుకోగా, క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించాలని, జిల్లాలోని అన్ని గ్రామాలకు జాబ్ మేళాకు



సంబంధించిన వాల్ పోస్టర్లు పంపించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు 5 కాపీల రెజ్యూమ్ తో పాటు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకొని జాబ్ మేళాకు రావాలని,జాబ్ మేళా నిర్వహించే పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో హెల్ప్ డెస్క్ లు, రిజిస్ట్రేషన్ డెస్క్ లు ఏర్పాటు చేస్తున్నామని, అంతేకాక జాబ్ మేళా కు హాజరయ్యే నిరుద్యోగులకు స్వర్ణ వేదిక ఫంక్షన్ హాలులో ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం భోజనం, సాయంత్రం టిఫిన్ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు మేలు చేయాలన్న దృఢ సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. జాబ్ మేళాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ నరసింహ మంత్రి ఆదేశించారు .అదేవిధంగా జాబ్ మేళాకు హాజరయ్యే వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడారు . ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, మినిస్టర్ ఓఎస్డి ప్రవీణ్,అదనపు కలెక్టర్ కె .సీతారామారావు, ప్రజాప్రతినిధులు సరోత్తం రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, కొప్పుల వేణారెడ్డి, పోతుల భాస్కర్, చింతల లక్ష్మీ నారాయణ రెడ్డి, చకిలం రాజేశ్వరరావు తదితరులు హాజరయ్యారు .

# వృద్ధురాలి హత్య కేసులో ముగ్గురు నిందితులుఅరెస్ట్



హుజూర్ నగర్ అక్టోబర్ 22 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పోలీసులు.ముగ్గురు నిందితుల అరెస్ట్. రూ.3 లక్షల 60 వేల విలువైన బంగారం స్వాధీనం.నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలు అరెస్టు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఎస్పీ వెంట హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు మరియు సిబ్బంది ఉన్నారు హుజూర్నగర్ పట్టణంలో ఈ నెల 14వ తేదీ రాత్రి హుజూర్నగర్ పట్టణం లోని ప్రభుత్వ హస్పిటల్ వెనుక ఇల్లు గల చెన్న అనసూర్యమ్మ భర్త నాగేశ్వరరావు ( లేట్), వయస్సు:60 సం//లు, కులం:పద్మశాలి, నివాసం: హుజూర్ నగర్ టౌన్ అనే ఒంటరి వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతిచెందినది అని వచ్చిన సమాచారం పై హుజూర్నగర్ పోలీసు సిబ్బంది వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి అనుమానాస్పద కేసుగా నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు అధికారి హుజూర్నగర్ ఎస్ఐ బండి మోహన్ బాబు శవ పంచనామా చేసే సమయంలో శరీరం పై రక్తపు గాయం గుర్తించారు అదే సమయంలో ఆమె పెద్ద కొడుకు చెన్న వేణు వారణాసి వంట పనికి వెళ్ళి వచ్చిన తర్వాత అతని వర్గూలం నమోదు చేసి మరియు సాంకేతిక సమాచారం సేకరించి హత్య, దొంగతనం కేసుగా నమోదు చేసి హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ నందు నేరం సంఖ్య 208/2025, సెక్షన్ 61(2), 103(1),305 %తీ/ఎ 3(5) ఎంఅ% చట్టం ప్రకారం హత్య, దొంగతనం కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ అధికారి హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు ఆధ్వర్యంలో పోలీసు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడం జరిగినది. సంఘటన జరిగిన స్థలంలో అన్నీ మార్గాలను సాంకేతికంగా కోనంగా దర్యాప్తు చేయగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడం జరిగినది, ఈ ఇద్దరు హుజూర్నగర్ పట్టణంలో నివాసం ఉన్న లింగం సతీష్ గా గుర్తించడం జరిగినది. ఇతను మృతురాలుకు పరిచయం ఉన్న వ్యక్తి సతీష్ మృతిరాలు వద్ద 50 వేల రూపాయలు అప్పుగా తీసుకుని మిత్తి చెలిస్తున్నాడు అని గుర్తించము, ఈ క్రమం లో ఆమె వద్దకు అప్పుడప్పుడు సతీష్ వెళ్ళి వస్తున్నాడు. వృద్ధురాలు ఒంటరిగా ఉన్నది గమనించి ఏ 1 లింగం సతీష్ మరియు అతని మేనల్లుడు మైనర్ బాలుడు వారి పథకం ప్రకారం తేదీ 14/15.10.2025 రోజు రాత్రి లింగం సతీష్ మరియు అతని మేనల్లుడు అయిన మైనర్ బాలుడు కలిసి అనసూర్యమ్మ ఇంటికి వెళ్లి మద్యం ఇచ్చి త్రాగిన మత్తులో ఉన్న ఆమెను రాత్రి అందాజా 01.00 గంటల సమయములో లింగం సతీష్ ఆమె నోరు మరియు ముక్కు చేతులతో మూయగా, సాగర్ ఆమె రెండు కాళ్ళను గట్టిగా పట్టుకుని, ఆమె ఊపిరాడక చనిపోయిన తరువాత ఇద్దరు ఏ 1 లింగం సతీష్ మరియు అతని మేనల్లుడు మైనర్ బాలుడు ఆమె చెవులకు గల బంగారు దిద్దులు, మాటీలు, ఆమె బొడ్డు సంచీలోగల బంగారు ఉంగరం మరియు నాను తాడు( బనరు గొలుసు) లను దొంగిలించి, గతములో సతీష్ ఆమె వద్ద అప్పుగా తీసుకున్న రూ.50,000/- ప్రామిసరీ నోట్ ను కూడా బీరువాలోనుండి దొంగిలించి తీసుకుని వెళ్ళి లింగం మౌనిక కు చూపించి ఆమె సలహా ప్రకారముగా సతీష్ బంగారాన్ని విజయవాడ తీసుకుని వెళ్ళి, వస్తువులను కరిగించి తీసుకుని వచ్చి తమ వద్ద ఉంచుకున్నారు. దర్యాప్తు లో భాగంగా నమ్మదగిన సమాచారంపై హుజూర్నగర్ పట్టణంలో ఏ 1) లింగం సతీష్, ఏ 2) లింగం మౌనిక, ఏ3) మైనర్ అనే ముగ్గురు నిందితులను మంగళవారం సాయంత్రం దర్యాప్తు అధికారి పోలీస్ బృందం అదుపులోకి తీసుకోవడం జరిగినది. విచారించగా నిందితులు నేరాన్ని ఒప్పుకున్నారు. కేసులో ఏ 1) లింగం సతీష్, ఏ2) లింగం మౌనిక ఇద్దరు నింధితులు మరియు %ూ%3 ) మైనర్ ను అరెస్ట్ చేసి వారినుండి ఒక చిన్నబంగారు ముద్ద మరియు చిన్నబంగారు కడ్డి విలువ సుమారు రు.3,60,000/- గల వాటిని స్వాధీనం చేసుకుని రిమాండ్ కు పంపడం జరిగినదిత్వరితగతిన కేసును దర్యాప్తు చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు, నేరాలకు పాల్పడితే ఏనాటికైనా శిక్షలు తప్పవు అని ఎవరు కూడా నేరాలకు పాల్పడవద్దని సూచించారు

నిందితుల వివరాలు:

ఏ 1) లింగం సతీష్, వయసు: 40 సం.రాలు, వృత్తి: సుతారి మేస్త్రి, నివాసం: యాదవుల బజార్, హుజూర్నగర్ టౌన్ %చ% మండలం

ఏ 2) లింగం మౌనిక, వయస్సు: 35 సం, నివాసం: యాదవుల బజార్, హుజూర్నగర్ టౌన్ %చ% మండలం,

ఏ 3 ) మైనర్ బాలుడు వయస్సు:16 సం//లు ,, వృత్తి: కూలీ , స్వస్థలం: భద్రాచలం గ్రామం %చ% మండలం, ప్రస్తుతం: హుజూర్ నగర్ టౌన్

కేసు వివరాలు.స్వాధీనపు సొత్తు:

ఒక చిన్న బంగారు ముద్ద( బిళ్ళ), 2. చిన్నబంగారు కడ్డి విలువ సుమారు రు.3,60,000/-, 2 సెల్ ఫోన్స్

ఈ కేసులో నిందితులను పట్టుబడి చేయడంలో బాగా పనిచేసిన దర్యాప్తు అధికారి హుజూర్ నగర్ సిఐ జి. చరమంద రాజు, కానిస్టేబుల్ డి. నాగరాజు, కానిస్టేబుల్ జి. శంభయ్య సీసీటీవీపుటేజ్ ద్వారా ఎంతో చాకచక్యంగా పట్టుబడి చేసినందుకు వీరికి రివార్డు అందించి ఎస్పీ అభినందించారు.

# శ్రీ పార్వతి భీమా లింగేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా ప్రారంభమైన కార్తీక మాస పూజలు

హుజూర్ నగర్ అక్టోబర్ 22 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాస పూజలు వైభవంగా ప్రారంభమైనాయి. ఉదయం గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనము, రుత్విక్ వరణము, దీక్షాధారణ, పంచగవ్యప్రాసన, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు ఆలయ అర్చకులు రెంటాల శ్రీనివాస శర్మ, దేవులపల్లి సుబ్రహ్మణ్య శర్మ గార్లచే నిర్వహించబడినవి. అనంతరము తీర్థ,ప్రసాద వితరణ జరిగినది. సాయంత్రం 6:30 గంటలకు ఆకాశదీపం అమ్మవారికి అష్టోత్తరములు మహిళా భక్తులచే సహస్రనామ పారాయణములు జరిగినవి. ఇట్టి కార్యక్రమంలో గజ్జి ప్రభాకర్ రావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, కీత మల్లికార్జున్ రావు,



కోటా సూర్యప్రకాష్ రావు, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, చిన్నం సురేష్, పానుగుబాటి అశోక్, నర్సింహారావు, వంకాయల పద్మావతి, వెంకటలక్ష్మి మొదలగువారు పాల్గొన్నారు.

# కూసుమంచి మండలంలో వివిధ కారణాలతో మరణించిన 40 కుటుంబాలకి పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా అందజేత

పాలేరు, కూసుమంచి. ( నిజం చెపుతాం న్యూస్ ) అక్టోబర్ 22. కూసుమంచి మండలంలోని మునిగేపల్లి,ఆగ్రహారం, నేలపట్ల ,గట్టుసింగారం,రాజుపేట, నాయకన్ గూడెం, పాలేరు, బోజ్యతండా, కూసుమంచి, గంగబండ తండా, బొడమీద తండా, జీళ్ళచేరువు, చింతల తండా, కొత్త తండా, చేగొమ్మ, ముత్యాల గూడెం, పోచారం, బోడియ తండా , పుర్యాతండా,చింతల తండా, గ్రామాల్లో వివిధ అనారోగ్య కారణాలతో మరణించిన 40 కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా కింద 10,000/వేల రూపాయలు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుమ్మకూరి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈ సహాయం మానవతా మన్ననకు మారుపేరుగా నిలుస్తుంది అని స్థానికులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనన్న సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ నాయకులు, మరియు సీడీసీ చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి కూసుమంచి మండల నాయకులు మదాసు ఉపేందర్, చాట్ల పరుశురాం, కొండా శ్రీనివాస్, సోషల్ మీడియా బోయిన సాయి, ఆ గ్రామ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొనడం జరిగింది.



# గాలి కుంటు వ్యాధి నివారణ పశు వైద్య శిబిరాలు విజయవంతం.

**- ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు.**

పాలేరు, పమ్మి. ( నిజం చెపుతాం న్యూస్ ) అక్టోబర్ 22.ముదిగొండ మండలంలో బుధవారం పమ్మి, సువర్ణాపురం, న్యూ లక్ష్మీపురం గ్రామాలలో జాతీయ పశు వ్యాధుల నివారణలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధినివారణ శిబిరాలు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి శ్రీనివాస్ రావు, మండల వైద్యాధికారి డాక్టర్ అశోక్ నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో వైద్య బృందాలతో పశుపోషకులు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని గాలికుంటు అంటువ్యాధి సోకిన పశువులు అధిక జ్వర తీవ్రతతో నోట్లో పొక్కులు పుండ్లుగా మారి నొప్పి వలన మేత మరియు నీరు తీసుకోకుండా నీరసించి పోతాయి ఎద్దు వ్యవసాయ పనులకు సహకరించలేవని కావున ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరూ తమ పశువులకు టీకాలు వేయించాలని తెలిపారు. వ్యాధి సోకకుండా పశువుల పాకలను ప్రతిరోజు శుభ్రపరిచి అపరిశుభ్రంగా లేకుండా చూసుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి బి. శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీలో భాగంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని



గ్రామాలలో పశువులకు టీకాలు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఇందిరా మహిళా డైరీ గేదెలను పమ్మి మరియు సువర్ణపురం, న్యూ లక్ష్మీపురం గ్రామాలలో పరిశీలించి పాల ఉత్పత్తికి నుంచి లబ్ధిదారులకు తగు జాగ్రత్తలు సూచించడం జరిగింది. ఇందిరా మహిళ డైరీ ఏపీఎం లక్ష్మణరావు మరియు ముదిగొండ మండల ఏపీఎం సత్య నారాయణ, వీఏవ ఉమా, పశు వైద్య సిబ్బంది,గోపాల మిత్రలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పోరాడి ప్రత్యేక్య రాష్ట్రాన్ని సాధించింది ఎవరి కోసం లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్

నేరడిగొండ అక్టోబర్ 22(నిజం న్యూస్, ప్రతినిధి ) తెలంగాణ ప్రజల సంఘర్షణతో, తెలంగాణ విద్యార్థుల ఆత్మ బలిదానాలతో సాధించిన తెలంగాణలో ప్రస్తుత ప్రభుత్వాలు ప్రజలను ఏమాత్రం పట్టించుకోవట్లేదు అంటూ లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాధవ్ మండిపడ్డారు. కాంగ్రెస్ ఆరు హామీలలో ఏ ఒక్కటి పూర్తిగా అమలు జరగడం లేదు అన్నారు.ఒంటరి మహిళా పింఛన్, వికలాంగులకు పెంఛన్లు అందడం లేదన్నారు. ప్రజలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వాలు తెలంగాణలో రాజ్యమేలుతున్నాయన్నారు. ఎటువంటి సమస్యల పరిష్కారానికి



తెలంగాణా రాష్ట్రాన్ని సాధించామో ఇప్పటికీ అవే సమస్యలున్నాయన్నారు. ప్రజాపాలన అనేది కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వరకే ఉందన్నారు. కొట్లాడి సాధించిన తెలంగాణలో ప్రజల కన్నీరు తప్ప మరేమి మిగులలేదు. ఒక వైపు నిరుద్యోగుల కన్నీరు మరో వైపు వితంతు, వికలాంగుల కన్నీరు మిగిలింది అని అన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా మేలుకొని 6 గ్యారంటీలను పక్కదబందీగా అమలు పరచాలి అన్నారు. లేదంటే రాబోయే సమయంలో ప్రజలు నాయకులకు తగిన బుద్ది చెబుతారు అని లైవ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మహేందర్ జాధవ్ అన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 22 (నిజం చెపుతాం) బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. విగ్రహ నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన నమూనాలో, అత్యంత నాణ్యంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన జరగాలన్నారు. నిర్ణీత గడువులోగా విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

లోకేశ్వరం, అక్టోబర్ 22 (నిజం చెపుతాం ) లోకేశ్వర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మధ్యాహ్నం ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఆకస్మికతనికి చేశారు. ఇందులో భాగంగా కళాశాల అధ్యాపకులు ఇంచార్జ్ ప్రిన్సిపల్ విట్టల్ ఆధ్వర్యంలో కళాశాలకు ప్రహరీ గోడ లేదని దీనివల్ల ఆడపిల్లలకు అసౌకర్యంగా ఉందని మరియు అదనపు గదులు ప్రయోగశాలలు లేక విద్యార్థులకు కొంత నష్టం కలుగుతుందన్నారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే చొరవ తీసుకొని కళాశాలపై దృష్టి సారించేలా ఉన్నత అధికారులకు నివేదించాలని,పలు సమస్యలపై వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకి కళాశాల అధ్యాపకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వినోద్, ప్రమీల రాణి,శ్రీనివాస్, చిన్నయ్య, సాయినాథ్ మరియు బోధనేతర సిబ్బంది ఉన్నారు.

# పోరాట యోధుడు కొమరం భీమ్ జీవితం స్ఫూర్తిదాయకం: మంత్రి జూపల్లి



అక్టోబర్ 22 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఆదివాసుల అస్తిత్వాన్ని, అటవీ సంపదను, నమ్ముకున్న భూమిని, నీటిని తమదే అని జల్ జంగల్ జమీన్ నినాదంతో అడవిబిడ్డల హక్కుల కోసం పోరాడి అమరుడైన కొమరం భీ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమైనదని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పోరాట యోధుని జయంతి సందర్భంగా మంత్రి నివాళులు అర్పించారు. ఆదివాసీలపై అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడి, అడవి బిడ్డల ఆత్మస్థైర్యాన్ని కుమ్రం భీం శిఖర స్థాయికి చేర్చారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొమరం భీమ్ జీవితమంతా పోరాటాలతోనే గడిచిందని చెప్పారు. తన ప్రజల కోసం, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం, బానిసత్వపు సంకెళ్లు తెంచడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని, పోరాటయోధుడని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన చేసిన పోరాట స్ఫూర్తితోనే గిరిజనులకు ప్రత్యేక హక్కులు, చట్టాలు వచ్చాయన్నారు. కొమరం భీమ్ ఆశయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తున్నదని తెలిపారు.

# సెలూన్ షాపులో అగ్ని ప్రమాదం





ఆలేరు అక్టోబర్ 22 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని వేణు కాంప్లెక్స్ పైన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా బుధవారం రాత్రి ఒక సెలూన్ షాపులో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో షాపు పూర్తిగా దగ్ధమైంది. గుండ్లగూడెం గ్రామానికి చెందిన బొప్పాపురం కిష్టయ్య జీవనోపాధి కోసం వేణు కాంప్లెక్స్ పైన షట్టర్ కిరాయికి తీసుకొని సెలూన్ నిర్వహించేవాడు. రాత్రి సమయంలో మంటలు ఎగసిపడటం గమనించిన పోలీసులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. అయితే అప్పటికే షాపులోని వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ. 10 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. ఏజాజ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నష్టపోయిన కుటుంబం ధైర్యంగా ఉండాలని భరోసా తెలిపారు.

# జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఎంపికైన త్రినిటీ హైస్కూల్ విద్యార్థులు

**- రాష్ట్రానికి బంగారు పథకాన్ని తేవాలని ఆకాంక్షించిన పాఠశాల చైర్మన్ కెవిబి కృష్ణారావు,ప్రిన్సిపల్ డా:ఉజ్జిని మంజుల**



చౌటుప్పల్,అక్టోబర్22(నిజం చెపుతాం):చౌటుప్పల్ పట్టణంలో గల త్రినిటి పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు పి.నిశాంత్,కే.మనోజ్ కుమార్,కే.వైష్ణవి,జి.అక్షర లు ఈనెల 19వ తేదీన జగిత్యాల జిల్లా కోరుట్లలో జరిగిన తెలంగాణ రాష్ట్ర నాలుగవ సాఫ్ట్ బేస్ బాల్ సబ్ జూనియర్ పోటీలలో పాల్గొని,ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ జట్టుకు ఎంపికయ్యారని పాఠశాల చైర్మన్ కే.వి.బి కృష్ణారావు మరియు ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు వచ్చే నెల 7,8,9 తేదీలలో మహారాష్ట్రలోని షిరిడిలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా క్రీడాకారులను ఉద్దేశించి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి బంగారు పథకాన్ని తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాటర్ ఫిల్టర్ పునః ప్రారంబించిన బొటానిక్ కంపెనీ



చౌటుప్పల్,అక్టోబర్22 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తాళ్ల సింగారం గ్రామంలో బుధవారం దుర్గమ్మ గడ్డ కాలనీలోని వాటర్ ఫిల్టర్ నిరుపయోగంగా ఉన్నందువలన ఆ వాటర్ ఫిల్టర్ ను బొటానిక్ కంపెనీ వారు మరమ్మతులు చేసి ప్రారంభించారు. కాలనీ ప్రజలకు ఫిల్టర్ వాటర్ ను అందుబాటులోనికి తెచ్చారు. ఈ వాటర్ ను మాజీ కౌన్సిలర్ బత్తుల స్వామి గౌడ్ జ్ఞాపకార్థంగా కాలనీ ప్రజలకు ఉచితంగా ఫిల్టర్ వాటర్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మి సామీ గౌడ్,గ్రామ పెద్దలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత



వలిగొండ అక్టోబర్ 22 (నిజం చెపుతాం) మండల పరిధిలో సుంకిశాల గ్రామానికి చెందిన బోదాసు నర్సయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. సమాచారం తెలిసిన వెంటనే వారి కుటుంబ సభ్యులకి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఐదు వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన



**- పారదర్శక కొనుగోలు వ్యవస్థకు శ్రీకారం**

ఆలేరు అక్టోబర్ 22 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలోని ఎఫ్‌పీఓ ధాన్యం కొనుగోలు కేంద్రంలో పత్తి రైతుల కోసం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పత్తి రైతుల సంక్షేమం కోసం భారత్ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు నేరుగా పత్తి కొనుగోలు కేంద్రాలకు తమ పత్తిని సరఫరా చేయవచ్చని తెలిపారు. సి.సి.ఐ. (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంలో రైతులు మార్కెట్ ధరలకు తగిన రేట్లకు తమ పత్తిని విక్రయించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. కపాస్ కిసాన్ యాప్ ఉద్దేశ్యం రైతులకు పారదర్శక వ్యవస్థలో పత్తి కొనుగోలు సౌకర్యాన్ని కల్పించడం,మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా రైతు నుంచి పత్తి కొనుగోలు కేంద్రాలకు సరఫరా జరిగేలా చేయడం. రైతులు తమ ఆధార్ నంబర్,పంట వివరాలు,క్రాప్ బుకింగ్ వివరాలతో యాప్‌లో లాగిన్ అయి “స్లాట్ బుకింగ్” ఆప్షన్ ద్వారా పత్తి అమ్మకానికి కావాల్సిన తేదీ, కొనుగోలు కేంద్రం లేదా జిన్నింగ్ మిల్ పేరు, సమయాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు. వివరాలు సమర్పించిన వెంటనే రైతులకు ఎస్.ఎం.ఎస్ ద్వారా బుకింగ్ ఐడీ వస్తుందని, ఆ స్లాట్ బుకింగ్ కన్ఫర్మేషన్ ఎస్ఎంఎస్ లేకుండా పత్తి అమ్మకానికి రావొద్దని స్పష్టం చేశారు. అలాగే రైతులు తమ ఆధార్ నంబర్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్ తప్పుగా ఉన్న పక్షంలో సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారి (ఏ.ఈ.ఓ) ద్వారా సవరణ చేయించుకోవాలని తెలిపారు. ఫోన్ నంబర్ సరిగా లేకపోతే బుకింగ్ కన్ఫర్మేషన్ రాదని,దాంతో పత్తి అమ్మకానికి అవకాశం ఉండదని హెచ్చరించారు. కౌలు రైతుల విషయానికి వస్తే,వారు కౌలు తీసుకున్న భూమిలో పత్తి సాగు చేసినట్లయితే యజమాని అప్రూవల్ తప్పనిసరిగా పొందాలని సూచించారు. కౌలు రైతు మొబైల్ ఫోన్‌కు ఓ.టి.పీ వస్తుందని, ఆ ఓ.టి.పీ ద్వారా యజమాని అప్రూవ్ చేయకపోతే పత్తి అమ్మకానికి అర్హత ఉండదని తెలిపారు. కౌలు రైతులు తమ యజమాని రైతు వివరాలను సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారుల ఆధ్వర్యంలో కపాస్ కిసాన్ యాప్ లో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పెరిగి,రైతులకు సరైన ధర లభిస్తుందని,అప్రూవ్ అయిన రైతులు సమయానికి పత్తి విక్రయం చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. యాప్ ద్వారా ఎస్.ఎం.ఎస్, ఓ.టి.పీ ల రూపంలో సమయానికి సమాచారం అందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ భార్గవి,ఎఫ్‌పీఓ నిర్వాహకులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు

# ఘనంగా టిడిపి చౌటుప్పల్ పట్టణ అధ్యక్షులు సుంకర జంగయ్య జన్మదిన వేడుకలు



చౌటుప్పల్,అక్టోబర్22(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుంకర జంగయ్య గౌడ్ 49వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జంగయ్య గౌడ్ ను శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు.

# చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తంగడపల్లి 5వ వార్డులో చెత్తను శుభ్రం చేయాలి





**- మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం**
**- రాజ్యాధికార పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు గట్టు మొగులయ్య ముదిరాజ్**

చౌటుప్పల్,అక్టోబర్22(నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తంగడపల్లి గ్రామం 5వ వార్డులోని బ్రహ్మంగారి గుడి ప్రాంగణంలో చుట్టుపక్కల వారు చెత్త వేయడంతో మురికి వాసన, దోమల బెడద ఎక్కువైనందున రాజ్యాధికార పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు గట్టు మొగులయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి,ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల గ్రామ యువకులు,ముటకులోజు సంతోష్,కేతరాజు మహేష్, ముటుకులోజు నిఖిల్ సాయి,బండి చంటి,బి.సాయి తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ కట్ట మైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించిన టిడిపి నాయకులు





**- చెరువు కట్ట నిర్మాణ మరమత్తు పనులను పరిశీలించిన నాయకులు**

చౌటుప్పల్,అక్టోబర్22(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చెరువు వద్ద కట్ట మైసమ్మ దేవాలయంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు పూజ నిర్వహించారు. చెరువు కట్ట నిర్మాణా మరమ్మత్తులు జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరంతెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో చౌటుప్పల మండల పార్టీ అధ్యక్షులు,మునుగోడు టిడిపి ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ... చౌటుప్పల్ ప్రాంతంలో నీటి సమస్య చాలా ఉన్నది. గత కొద్ది రోజుల నుండి కురిసిన వర్షాల వల్ల మల్కాపురం తెప్పలచెరువు నుండి కైతాపురం,లక్కారం గ్రామాలలో చెరువులు నిండి అలుగు ద్వారా చౌటుప్పల్ చెరువులోకి నీరు వస్తున్నది. గత పది సంవత్సరాల నుండి నీటి కొరతతో బాధపడుతున్న ప్రజల కోరిక మేరకు భగవంతుడు కరుణించి వర్షాలు పడటం వల్ల కొంత సేద తీరుతున్నారు. కానీ గత ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేరువు నిర్మాణంలో చరువ తీసుకొని కట్ట నిర్మాణములు పటిష్టంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నామన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే నిర్మాణ పనులకు అధిక మొత్తాన్ని కేటాయించి,చెరువు కట్ట నిర్మాణం పటిష్టంగా చేయాలని చౌటుప్పల్ పట్టణ ప్రజలు కోరుచున్నారన్నారు. కట్టకు గ్రానైట్ రాళ్లు,సిమెంటుతో కట్ట పెన్సింగ్ ను పటిష్టంగా చేయాలని డిమాండ్ చేశారు. కట్టపై నుండి రెండు వాహనాలు వెళ్లే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలన్నారు. చౌటుప్పల్,చిన్న కొండూరు రోడ్డు ఇరుకుగా ఉండటం వలన వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్,ప్రధాన కార్యదర్శి వర్గాల వెంకటేష్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు మారగోని అశోక్ గౌడ్,చౌటుప్పల్ మున్సిపల్ టిడిపి అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి చిలువేరు రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి,నేలపట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం నరసింహ, మండల ప్రచార కార్యదర్శి కృష్ణ తేజ,మండల కార్యవర్గ సభ్యులు చెరుకు అశోక్ గౌడ్,నాయకులు కొయ్యడ నరసింహ,కొమ్మల సంజయ్,బాబు తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు..

**- తృటిలో తప్పిన పెను ప్రమాదం**
**- రోడ్డుఅంతా గుంతలమయం**
**- పట్టించుకోని అధికారులు పాలకులు**

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్22:నిజం చెపుతాం (మహేష్) :-ఆర్టీసీబస్సు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటన యాదాద్రిభువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బుధవారం ఉదయం శివారెడ్డిగూడెం నుండి ఇంద్రియాల మీదుగా భువనగిరికి వెళ్తుండగా మరో ఆర్టీసీ బస్సు ఎదురుగా రావడంతో దానిని తప్పించబోయి అదుపుతప్పి పంట పొలాల్లోకి వెళ్లింది. బస్సు డ్రైవర్, ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇరు గ్రామాల మధ్య రోడ్డంతా గుంతలమయంగా మారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నా.. అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న వారే కరువయ్యారని స్థానికులు వాపోతున్నారు..



# పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్22:నిజం చెపుతాం (మహేష్) :-భూదాన్ పోచంపల్లి మండలంలో బుధవారం జూలూరు పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ఆధ్వర్యంలో జూలూరు, అల్లీనగర్, కాప్రాయపల్లి, పెద్ద రావులపల్లి, పిల్లాయిపల్లి, జగత్ పల్లి, పెద్దగూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ అందెల లింగం యాదవ్, మండల ఏవో శైలజ, రికార్డ్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, సీఈవో రెబ్బాస్ నరసింహ, డైరెక్టర్లు పాముకుంట్ల కిషన్, పెంటయ్య, దుర్గం శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేణిగుంట్ల లాలయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు కాసుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు..

# హిమాయత్‌నగర్ టిటిడి దేవస్థానం ఎల్‌ఏసీ చైర్మన్‌గా నియమితులైన జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు





**- నేమూరు శంకర్ గౌడ్**
**- మునుగోడు నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన పర్నె శివారెడ్డికి అభినందనల వెల్లువ**

చౌటుప్పల్,అక్టోబర్22(నిజం చెపుతాం):హిమాయత్‌నగర్ టిటిడి దేవస్థానం ఎల్‌ఏసి చైర్మన్‌గా తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరు శంకర్ గౌడ్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పర్ణ శివారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. మునుగోడు నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన పర్నె శివారెడ్డిని అభినందించారు.అలాగే మునుగోడు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని స్థానిక నాయకులను సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు పర్నే శివారెడ్డి,తోర్పునూరి లింగస్వామి,కొలుగూరి ప్రవీణ్,మెగావత్ బద్రి నాయక్,పెద్దగొని లింగస్వామి,చిన్నం ప్రశాంత్,చిన్నం రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో.. పి.సి.పి.ఎన్.డీ.టి అడ్వైజరీ కమిటీ సమావేశం..

రామగుండం అక్టోబర్ 22, (నిజం న్యూస్)జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పి.సి.పి.యన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంను డా.వి. వాణిశ్రీ ,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా.. మాట్లాడుతూ... జిల్లాలో 32 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినాయి అన్నారు. వీటిలో ప్రతి నెల 10 కేంద్రాలను తనిఖీ చేస్తూ,అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నాము అని అన్నారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం-1994 (పి.సి.పి. ఎన్.డి.టి) ప్రకారం పుట్ట బోయే బిడ్డ అడ, మగ అని చెప్పడం నేరం.లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయుమని అడిగిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000 ల జరిమానా విదించడం జరుగుతుందని అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నది అని అన్నారు.రెన్యువల్ కు దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ కేంద్రాల దరఖాస్తులను పరిశీలించి,డిస్ట్రిక్ట్ అప్రేపియేట్ కమిటీ కి అనుమతించడం కొరకు సిఫారసు చేయడం జరిగింది అని అన్నారు.ఇందులో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి రామగుండం దరఖాస్తు కూడా ఉన్నది అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణులకు చేసే స్కానింగ్ వివరాలను కూడా ఫారం ఎఫ్ నింపడం ద్వారా వారి వివరాలను పొందుపరిచాలని కమిటీ సభ్యులు,రాజ గోపాల్ కోరారు.జిల్లా సమైక్య గ్రూపు సమావేశంలో..లింగ వివక్షత పై అవగాహన కల్పిస్తామని జిల్లా సమైక్య సంఘాల అధ్యక్షురాలు శ్రీమతి స్నేహ అన్నారు.ఈ సమావేశంలో.. డా.రవీందర్,పిల్లల వైద్య నిపుణులు,పి.రాకేష్ పబ్లిక్ ప్రాసిక్యూటర్,కె. రాజగోపాల్,రెడ్ క్రాస్ సొసైటి,అధ్యక్షులు, స్నేహ శ్రీపతి,జిల్లా సమైక్య అధ్యక్షురాలు, జగన్ డి.పి.ఆర్.ఓ., ఎస్.వెంకటేశ్వర్లు , జిల్లా మాస్ మీడియా ఉప అధికారి పాల్గొన్నారు.




# ఆదివాసి విప్లవ పోరాట వీరుడు కొమరం భీమ్ 125వ జయంతి వేడుకలు

**- కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది**



మహబూబాబాద్, అక్టోబర్, 22,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)బుధవారం మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్ దగ్గర కొమరం భీమ్ విగ్రహానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పిస్తున్న కెవిపిఎస్,అనంతరం జరిగిన సభలో సంఘం జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన సభలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పాల్గొని ప్రసంగించారు, అడవి తల్లి ముద్దు బిడ్డలైన ఆదివాసీలు భువ్వ కోసం, భూమి కోసం ఆరాటపడుతుంటే చలించిపోయి వారి హక్కుల కోసం జల్ జంగిల్ జమీన్ కోసం తెల్లదొరల పైన, నల్ల దొరల పైన, నైజాం సర్కారు పైన సమర శంఖం పూరించిన గోండు పోరాట యోధుడు కొమరం భీమ్, గిరిజన అస్తిత్వం దోపిడి పైన గిరిజన ఈతర సామ్రాజవాదం పైన పోరాడి బూటకకు ఎన్కౌంటర్లో అమరజీవి అయ్యారు, దేశంలో, రాష్ట్రంలో చరిత్ర పరిణామ క్రమంలో ఆధిపత్యం అలిచివేతకు వ్యతిరేకంగా సాంప్రదాయమైన ఆయుధాలు చేపట్టి సాయిధ పోరాటాల ద్వారానే స్వయంపాలన వస్తుందని దృఢంగా నమ్మిన నాటి నుంచి నేటి వరకు ఆదివాసులు చేస్తున్న పోరాటాల చరిత్ర అన్నారు, ఏజెన్సీలో 1/70 చట్టాన్ని వీసా చట్టాన్ని జీవో నెంబర్ మూడును పగటిబందిగా అమలు చేయాలని పై డిమాండ్ సాధన కోసం కొమరం భీమ్ స్ఫూర్తితో ఉ ద్యమాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని రామ్మూర్తి ప్రజలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య, పట్టణ నాయకులు మందుల మహేందర్, మచ్చ వెంకన్న, కందుకూరి రాంబాబు, బేతమల్ల వెంకటాద్రి, అచ్చ నాగేష్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా ఎస్పీని శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ను అభినందించి సన్మానం చేసిన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్





తొర్రూరు అక్టోబర్ 22(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 22 బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఈరోజు హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు కలిసి జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ను అభినందించి సన్మానించారు ఈ సందర్భంగా డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ. దేశ సరిహద్దులో సైనికులు ఎంత ముఖ్యమో దేశంలో పోలీసు వ్యవస్థ అంతే అవసరం దానికి అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీజీపీ శశిధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవలే యూరియా సమస్యలు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయడము వరదల సమయంలో 18 మండలాల ఎస్సైలను సిఐలను డీఎస్పీలను అలర్ట్ చేసి ప్రజల ప్రాణాలు కాపాడడం మరియు డ్రగ్స్ విషయంలో వారు చేస్తున్న సేవలకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు వారిని అభినందించి సన్మానం చేయడం జరిగింది. పోలీస్ వ్యవస్థ అంటేనే నమ్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య. మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ పాక ధర్మేశ్వరరావు. జాయింట్ సెక్రెటరీ గండి మురళి తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ కేసు ఇంటి సందర్శన, యాంటీ లార్వల్ స్ప్రే కార్యక్రమం





**- ప్రతి తండాలో ఆరోగ్య జాగృతి - డెంగ్యూ పై అవగాహన కల్పించిన వైద్య బృందం**
**- హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మూసా మహమ్మద్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 22(నిజం న్యూస్)చౌటపల్లిగ్రామము పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డెంగ్యూ వ్యాధి నివారణ చర్యల భాగంగా, డెంగ్యూ కేసు రిపోర్ట్ అయిన రోగి ఇంటిని ఆరోగ్య సిబ్బంది సందర్శించి యాంటీ లార్వల్ స్ప్రే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ యాదయ్య, ఆశా వర్కర్ నవనీత, మరియు హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మూసా మహమ్మద్ పాల్గొన్నారు.అలాగే డెంగ్యూ మరియు శుభ్రతపై అవగాహన కల్పించే హెల్త్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు ఎర్రకుంట తండా,లచ్చ తండాహట్య తండా,జగ్గు తండా గ్రామాల్లో నిర్వహించబడ్డాయిఈ కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించబడ్డాయి అని హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మూసా మహమ్మద్ తెలిపారు.

# పత్రికా కార్యాలయాలపై దాడులు అమానుషం

**- బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి..**
**- నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్**
**- కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల కమిటీ అధ్యక్షులు గుర్రపు యకాంబ్రం**



గూడూరు ప్రతినిధి అక్టోబర్ 22 నిజం చెబుతాం ఒక ప్రకటనలో తెలిపారు.ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పై దాడి సరికాదని, తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చర్యలు చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# సింగరేణి లో కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డాక్టర్ లు







**- సరైన వైద్యం అందించడం లో వైఫల్యం చెందిన - గైనకాలజిస్ట్,ఇతర డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలి..**

రామగుండం అక్టోబర్ 22,( నిజం న్యూస్)లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన విలువైన వైద్య పరికరాలు మూలన పడ్డాయి.నిపుణులను నియమించక పోవడం వల్ల అవి నిరుపయోగం. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల గోదావరిఖని ఏరియా హాస్పిటల్ లో ఉన్న వైద్యులు పేషెంట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఏఐటియుసి ఉ ప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ల ఆరోపణ.సింగరేణి లో కార్మికుల కు సరైన వైద్యం అందించక వారి ప్రాణాలతో వైద్యులు చెలగాటం ఆడుతున్నారని, కార్మికుల కు వైద్యం అందించడంలో..నిర్లక్ష్యం వహించిన డాక్టర్ లపై యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు డిమాండ్ చేశారు.బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ కు డెలివరీ కోసం వచ్చిన గర్భిణీ కి సకాలంలో..సరైన వైద్యం అందించక పోవడం వల్ల గర్భస్థ శిశువు మరణించించిదని, దీనికి కారణం హాస్పిటల్ గైనకాలజిస్ట్ అని వారు ఆరోపించారు.ఏరియా హాస్పిటల్ లో లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన, విలువైన వైద్య పరికరాలు ఉన్నా నిపుణులు లేక పోవడం వల్ల అవి నిరుపయోగం గా ఉంటున్నాయని,వైద్య పరికరాలు పని చేసే విధంగా నిపుణులను నియమించి,కార్మికుల కు మెరుగైన వైద్యం అందించాలని గత ఏడాది వైద్యాధికారులకు,సింగరేణి యాజమాన్యం కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా..సింగరేణి లో లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన విలువైన వైద్య పరికరాలను నిర్వహించే విధంగా వైద్య నిపుణులను వెంటనే నియమించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో.. ఏఐటియుసి నాయకులు దాసరి శ్రీనివాస్,అటికేటి రాజు,బి.సంతోష్ రెడ్డి, నందిని నరేశ్,తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ జ్వాలను రగిలించిన అశ్ఫాఖుల్లా ఖాన్

**- స్వాతంత్ర్యానికి నాంది అయిన కాకోరి ఉదంతం**



మహబూబాబాద్, అక్టోబర్, 22,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)మానుకోట : స్వాతంత్ర్య సమరయోధుడు, హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ సహవ్యవస్థాపకుడు పండిట్ అశ్ఫాఖుల్లా ఖాన్ గారి 125వ జయంతిని బుధవారం రోజున స్థానిక వర్సటైల్ హైస్కూల్ లో నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నేతాజీ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ “దేశ సంపదను బ్రిటిష్ పాలకులు తమ దేశానికి తరలిస్తున్నారనే విషయం తెలిసిన అశ్ఫాఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర్ ఆజాద్, భగవతి చరణ్ వోహ్రా వంటి విప్లవ వీరులు కలిసి కాకోరి వద్ద రైలును ఆపి సంపదను స్వాధీనం చేసుకుని విప్లవోద్యమం కోసం మరియు పేద ప్రజల కోసం వినియోగించారు.ఈ సంఘటనతో బ్రిటిష్ ప్రభుత్వానికి కంటి నిండా నిద్రలేకుండా పోయింది. విప్లవకారులను పట్టుకునేందుకు బ్రిటిష్ వారు విశ్వప్రయత్నాలు చేసి కొంతమంది దేశద్రోహుల కుట్రలతో వారిని అరెస్టు చేసి, చివరికి ఉరితీశారు.అశ్ఫాఖుల్లా ఖాన్ గారి త్యాగం భారతీయ యువతకు చిరస్థాయిగా ప్రేరణగా నిలుస్తుంది” అని తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖలీద్ పాషా మాట్లాడుతూ “స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అశ్ఫాఖుల్లా ఖాన్ గారి పాత్ర అమోఘం. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఆయన వీరచరిత్రను తెలియజేయాలి” అని అన్నారు.కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఆర్గనైజింగ్ కన్వీనర్ సామ శ్రీనివాస్, ప్రముఖ బిల్డర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న తోటి ఉపాధ్యాయులు

మహబూబాబాద్, అక్టోబర్, 22,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)మహబూబాబాద్ లోని కృష్ణవేణి పాఠశాలలో పనిచేస్తున్న ఎస్తర్ అనే మహిళా టీచర్ కు పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం కలిసి ఆ మహిళా టీచర్ కు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది వివరాల్లోకి వెళితే ఎస్తర్ అనే మహిళ యొక్క భర్త టైటస్ గత 5 నెలలు నుండి అనారోగ్యం గురైయ్యాడు అతనికి వైద్య ఖర్చులు లక్షల్లో ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుంది. అందుకు గాను పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం కలిసి ఆర్థిక సహాయం గా 50000 రు.. ల చెక్కును సదరు మహిళా టీచర్ కు అందచేసి తమ మానవత్వం చాటి చెప్పారు ఇంకా ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ అవుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ పురం భూపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రీతిరెడ్డి లు మరియు తోటి సహచర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# బ్యాంకుల్లో భద్రతపై గోదావరిఖని సీఐ ఇంద్రసేనారెడ్డి తనిఖీ..

రామగుండం అక్టోబర్ 22, (నిజం న్యూస్) ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు భద్రతా చర్యల్లో భాగంగా.. గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ పక్కన ఎస్ బి ఐ బ్యాంక్,న్యూ అశోక్ థియేటర్ పక్కన, యూనియన్ బ్యాంక్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న,హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ లలో..గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తనిఖీలు నిర్వహించారు. అదేవిదంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని మిగతా బ్యాంకుల్లో భద్రతపై ఎస్ ఐ రమేష్ కూడా తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ,ప్రైవేట్ బ్యాంకుల్లో,ఏటీఎంల వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా..సీఐ మాట్లాడుతూ...సీసీ టీవీ కెమెరాలు బ్యాంకులు భద్రత ప్రయోజనాల కోసం కలిగి ఉండాలని సూచించారు. తదనుగుణంగా బ్యాంకు భద్రతాంశాలపై బ్యాంకు ఆవరణ అంతా కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్,సెక్యూరిటీ గార్డ్,సీసీ కెమెరాలు,లైటింగ్, సెక్యూరిటీ గార్డ్ ఏర్పాటు,బ్యాంకుల్లో భద్రతా లోపాలు ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.బ్యాంక్ కు



వచ్చే కస్టమర్ లకు ఎవరైనా ఎక్కువ సమయం బ్యాంక్ లో ఉన్నట్టు అనుమానస్పదంగా అనిపిస్తే సమాచారం చెప్పాలని,బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసుకొని వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంక్ అధికారులకు సిఐ సూచించారు.

# మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్యకు ఘన సన్మానం....

జడ్చర్ల అక్టోబర్ 22, (నిజం చెపుతాం) వెల్ ఎడ్యుకేషనల్ అండ్ పీస్ న్యూఢిల్లీ వారి సౌజన్యంతో డాక్టరేట్ అవార్డు పొందిన మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్యకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ లో ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. యాదయ్య మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థిగా రాజకీయ అతీతంగా పాఠశాల మరియు విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఇంతియాజ్ ఖాన్ వెంకటస్వామిగౌడ్ పాండు నాయక్ దశరథం నాయక్ స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తాహేర్ ఉపాధ్యాయులు శశిధర్ అమరేందర్ రెడ్డి శ్రీవారెడ్డి శరణప్ప శ్రీనివాస్ శెట్టి ఆంజనేయులు కృష్ణ రవికుమార్ బాలచంద్రుడు అశోక్,



షాహినా పర్వీన్ అనసూయ అంజలీదేవి గ్రామస్తులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నవంబర్ నెలలో సమర్పించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ కార్యక్రమంలో.. సింగరేణి విశ్రాంత ఉద్యోగుల మెడికల్ కార్డు రెన్యూవల్ చేయాలి..

రామగుండం అక్టోబర్ 22,( నిజం న్యూస్) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులతో.. పాటు,బొగ్గు రిటైర్డ్ ఉద్యోగులు తమ పెన్షన్ స్వీకరించడానికి ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలి.ఇందుకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ గోదావరి ఖని ప్రాంతీయ కమిషనర్ హరి పచౌరీ ఒక ప్రకటన జారీ చేస్తూ.. నవంబర్ 3 వ తేదీ నుంచి సింగరేణి బొగ్గు ప్రాంతాలైన గోలేటి,బెల్లంపల్లి,మందమర్రి,శ్రీరాంపూర్, గోదావరిఖని,భూపాల్ పల్లి,హైద్రాబాద్ లో కూడా"డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్" స్పెషల్ డ్రైవ్ శిబిరాలు ఏర్పాటు చేస్తూ ఇందులో కోల్ మైన్స్ పెన్షన్ దారులు ఉచితంగా,సరళంగా జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవచ్చని తెలిపారు.చాలా మంది విశ్రాంత ఉద్యోగులు తాము నివసించే ప్రాంతాల్లో ఉన్న మీ సేవ కేంద్రాలు,ఇంటర్ నెట్ సెంటర్ ఆపరేటర్ల దగ్గర లైఫ్ సర్టిఫికెట్ సమర్పిస్తూ.. ఉంటారు.కొన్ని సార్లు వారు ఎన్నుకొనే సంస్థల పేర్లు తెలియక పొరబాట్ల వలన పెన్షన్ ఆగిపోయిన ఘటనలు ఉన్నాయి.ఇలాంటి తప్పులు నివారించేందుకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 కార్యక్రమాన్ని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు స్వాగతిస్తున్నారు.కానీ సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ప్రతి సంవత్సరం పెన్షన్ కొరకు లైఫ్ సర్టిఫికెట్ తో పాటు సింగరేణి యాజమాన్యం జారీ చేసిన కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్



మెడికేర్ స్కీం(సిపిఆర్ఎంఎస్) మెడికల్ కార్డ్ రెన్యూవల్ కొరకు రిటైర్డ్ ఉద్యోగితో పాటు, జీవిత భాగస్వామి కూడా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే అవసరముంది.పెన్షన్ కొరకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ వారికి, సీపీఆర్ఎంఎస్ కార్డు రెన్యూవల్ కొరకు సింగరేణికి సమర్పించాలి. సీఎంపిఎఫ్ వారు నిర్వహించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 కార్యక్రమంలో.. సీపీఆర్ఎంఎస్ కార్డ్ రెన్యూవల్ చేసుకునే అవకాశం లేదు.కావున కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ వారు నిర్వహించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 స్పెషల్ డ్రైవ్ శిబిరాల్లో కొంతమంది విద్యావంతులైన సింగరేణి ఉద్యోగులను నియమించి రిటైర్డ్ ఉద్యోగుల సిపిఆర్ఎస్ కార్డ్ రెన్యూవల్ చేయడం వలన విశ్రాంత ఉద్యోగులకు శ్రమ భారం తగ్గడానికి దోహద పడుతుందని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు యాజమాన్యాన్ని వేడుకుంటున్నారు.

# ధాన్యం సేకరణపై అవగాహనా సదస్సు

**-మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు.**

బయ్యారం:అక్టోబర్.22.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి అజ్మీరా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వరి ధాన్యం సేకరణపై ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లకు నాణ్యత ప్రమాణాల గురించి అవగాహణ శిక్షణ సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల స్పెషల్ ఆఫీసర్ అజ్మీరా శ్రీనివాసరావు , తహసీల్దార్ నాగరాజు వ్యవసాయ అధికారి రాజు హాజరై మాట్లాడుతూ వానాకాలం సీజన్ కి వరి ధాన్యము కొనుగోలు విషయంలో మండల వ్యాప్తంగా కొనుగోలు చేసే అన్ని ఐకేపీ, పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పిపిసి సెంటర్ ల ఇన్చార్జిలకు, ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లు ఏ జాగ్రత్తలు తీసుకోవాలి,రైతులకు తగిన సదుపాయాలు చేయడం వంటి సూచనలు సూచించారు.వరి ఏ గ్రేడ్ రూపాయలు 2389/-,కామన్ గ్రేడ్ రూ,, 2369/- ప్రభుత్వం మద్దతు ధరలకు కొనుగోలు చేస్తుందని, సన్నాలకు 500/- బోనస్ ఇస్తుందని తెలియజేశారు.అలాగే ధాన్యం కొనుగోలు చేసే సమయంలో ముందస్తుగా టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, సెంటర్



లలో కనీస వసతులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.అలాగే రైతులకు 17 శాతం తేమ మించకుండా, వరి కొనుగోలు కేంద్రానికి నాణ్యత ప్రమాణాలు పాటించి, ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. వానాకాలం యూరియా పంపిణీ విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కే.రాజు మండల యూరియా పంపిణీ బృందాన్ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ దైవదినం,సీఐ రవి కుమార్,సబ్ ఇన్స్పెక్టర్స్ తిరుపతి,మై బుఖి,సీఈఓ సురేందర్,ఏపీఎం తిరుమల సింగ్, ఏఇఓ లు ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు..

# బయ్యారం మండలంలో ఘనంగా కొమరం భీం జయంతి వేడుకలు.

బయ్యారం:అక్టోబర్.22.(నిజం చెపుతాం)తెలంగాణ ఆదివాసి ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ బయ్యారం మండలకమిటీ (జాక్) ఆధ్వర్యంలో మండలంలో రామాలయం సెంటర్ కొమరం భీమ్ కు పూలమాలలతో ఘనంగా జయంతిని ఉత్సవాన్ని నిర్వహించారు.కా ర్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఆదివాసి ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ గత 50సంవత్సరాల నుండి ఆదివాసులకు చెందాల్సిన రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు దొడ్డి దారిన వచ్చిన వారికి దోచిపెట్టడం వల్ల ,నేడు నిజమైన ఆదివాసీలు అన్యాయానికి గురవుతున్నారని,మా ఊళ్ళో మారాజ్యం అనే నినాదంతో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ లో 1978 సంవత్సరం తర్వాత దొడ్డిదారిన వచ్చిన వారికి రిజర్వేషన్ కల్పించడంతో ఆదివాసులకు చెందవలసిన పోడు భూముల దొడ్డి దారిన ప్రభుత్వాలు వలస వాదులకు కట్టబెడుతూ ఆదివాసీలను పోడు భూములకు దూరం చేస్తున్న అధికారుల నుండి మన హక్కులను కాపాడుకోవాలంటే మనం ఇప్పుడు ఉద్యమించాల్సిన పరిస్థితి దాపురించిందని వారు అన్నారు. నవంబర్ 3న ఐటీడీఏ ఏటూరునాగారం జరుగు భహిరంగ సభ కు అధిక సంఖ్యలో ఆదివాసి సమాజం పాల్గొని విజయవంతం చేసి మనకు జరుగుతున్న అన్యాయంపైన గళం వీప్పాల్సిన బాధ్యత మన పైన ఉందన్నారు.లేకపోతే మన మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది. ప్రతి ఒక్క ఆదివాసి ఉద్యమానికి సిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ చైర్మన్ వర్స ప్రకాష్,కమిటీ సభ్యులు మెస్సు రాజశేఖర్,కొటెం పుల్లయ్య, పోలేబోయిన రామనర్సయ్య,వట్టం శ్రీను,ఇర్ప రామారావు,వర్స కన్నయ్య, కోరెం జంపన్న,చుంచు ప్రశాంత్,చుంచు నర్సయ్య,కొటెం విజయ్,కొటెం సూర్యనారాయణ, కోటెం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 27న మద్యం షాపుల డ్రా

రామగుండం అక్టోబర్ 22, (నిజం న్యూస్) 2025-27 రిక్రూట్ మద్యపు దుకాణాల కేటాయింపుకు డ్రా తేదీని జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి ప్రకటించారు.ఈ డ్రా అక్టోబర్ 27, 2025 ఉదయం 11.00 గంటలకు బంధంపల్లి,స్వరూప గార్డెన్స్‌లో నిర్వహించనున్నారు.దరఖాస్తుదారులు నిర్ణయించిన తేదీ, సమయానికి తప్పనిసరిగా హాజరుకావాలని అధికారులు సూచించారు.

# గతంలో కాంగ్రెస్ తరపున పోటీ చేశాను ఓడిపోయాను

**- మరల అవకాశం ఇవ్వండి.గెలిచి చూపెడతా.**

గార్ల, అక్టోబర్ 22, నిజం న్యూస్:-నేను అనగా ధరావతు హాము నాయక్, మా తాత మా తండ్రి, మా కుటుంబం, ఆనాటి నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ కుటుంబమే, మేము అధికారం ఉన్నా, అధికారం లేకున్నా, కాంగ్రెస్ పార్టీ గానే ఈనాటి వరకు జీవించాం. వేరే పార్టీలోకి వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాము.నేను కూలి పని చేస్తూ ఈనాడు ఒక స్థాయికి కష్టపడి పైకి వచ్చాను.గతంలో నా కూతురు బేబీ, చిన్నతనంలోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలియపరచగా కాంగ్రెస్ పార్టీ మాట తీయకుండా క్రమశిక్షణకు కట్టుబడి గార్ల మండల జడ్పిటిసిగా కాంగ్రెస్ పార్టీ తరపున అధికారంలో లేనప్పటికీ, కాంగ్రెస్ పార్టీ మాట విని, అనేక విధాలుగా ఆర్థికంగా కష్టపడుతూ, అందర్నీ కలుపుకుంటూ, కాంగ్రెస్ జడ్పిటిసి అభ్యర్థిగా పోటీలో నిలబడ్డాము. ఆనాడు టిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పోటీలో నిలబెట్టి కొద్ది మెజార్టీతో రెండవ స్థానంలో లోకి జరిగింది. మరల ఈసారి ప్రస్తుతం గార్ల మండలం జడ్పిటిసిగా అవకాశం ఇస్తే నేను గాని, నా భార్య గాని, నా కూతురు గాని, అభ్యర్థిగా పోటీ చేయడానికి, రెడీగా ఉన్నాము.కాన పాత, కొత్త, ప్రస్తుతం అందరూ అధికార పార్టీ అయిన కాంగ్రెస్ లో ఉన్న బాధ్యత కలిగిన కాంగ్రెస్ నాయకులు



ఆలోచించి, కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిగా పోటీ చేసి, ఓడిపోయిన, మాకు, ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీలో ఉన్న, మాకు ఏ గ్రూపు రాజకీయాలు చేయకుండా లేకుండా ఉన్న మాకు ఎలాంటి అవినీతికి, స్వార్థానికి, తావు లేకుండా, కాంగ్రెస్ పార్టీ బాటలో నడిచిన నడుస్తున్న మాకు, ఆనాడు కాంగ్రెసే,ఈనాడు కాంగ్రెసే, అని చెప్పుకునే మాకు, స్థానిక మండల, జిల్లా, రాష్ట్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలోచించి మాకు గార్ల మండల జడ్పిటిసి టికెట్ ఇస్తే గెలిపించి కాంగ్రెస్ బాటలో నిలబడతానని, మండల జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల నిర్ణయానికి క్రమశిక్షణగా కట్టుబడి ఉంటానని, పత్రికా ప్రకటన ద్వారా ధరావతు హాము నాయక్ అయిన నేను విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు, లెటర్ పూర్వకంగా దరఖాస్తు ఇచ్చినట్లు హాము నాయక్ తెలిపారు.

# రైలు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందించిన నియోజకవర్గ యూత్ అధ్యక్షులు

బయ్యారం:అక్టోబర్.22.(నిజం చెపుతాం)బయ్యారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు,రైజింగ్ సన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,చెరుకుపల్లి నరేందర్ ఇర్సులాపురం గ్రామంలో గత నెల రైలు ప్రమాదంలో గాయపడిన కలికినేని సంపత్ కుటుంబాన్ని పరామర్శించి తన ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందించి ధైర్యాన్ని కల్పించారు.ఏనుగుల ఐలయ్య కుటుంబానికి పరామర్శ.ఇర్సులాపురం గ్రామంలోబిఆర్ఎస్ మండల నాయకులు ఏనుగుల ఐలయ్య తల్లి ఏనుగుల బతుకమ్మ బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందడంతో ఐలయ్య కుటుంబాన్ని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో రైజింగ్ సన్ ఫౌండేషన్ బయ్యారం మండల అధ్యక్షులు నీలారపు సతీష్, ఉపాధ్యక్షులు రావుల సందీప్,రసమళ్ళ అనిల్,మండ నాగరాజ్,నీలారపు సంపత్,కీర్తి ఉదయ్, ఆకుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్.

బయ్యారం:అక్టోబర్.22.(నిజం చెపుతాం)మండలంలో ఇర్సులాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఏనుగుల ఐలయ్య తల్లి ఏనుగుల బతుకమ్మ (80) బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.అదే గ్రామంలో గత నెల రైలు ప్రమాదంలో గాయపడిన కలికినేని సంపత్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాతా గణేష్,మండల ఉపాధ్యక్షులు బానోతు మురళీకృష్ణ,గంగుల సత్యనారాయణ,బానోతు లక్ష్మణ్ నాయక్,రేపాకుల వెంకన్న,జర్పుల కవిత శ్రీను,భద్రన్న,గుగులోతు రామకోటి,కీర్తి ఉదయ్,నిలరపు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర భారత్ కార్యక్రమం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్ 22..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో రామచంద్రపురం నియోజకవర్గ బిజెపి మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు, ఆత్మనిర్భర్ భారత్ కో కన్వీనర్ కొత్తపల్లి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం ముఖ్య అతిథిగాను,అనకాపల్లి జిల్లా బిజెపి ఇంచార్జి కర్రి చిట్టిబాబు వక్తగాను, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు, వాడ్రేవు వెంకటరావు,బిజెపి నాయకులు పి.కె.రాఘవేంద్ర, అవసరాల వెంకటరమణ మూర్తి,హసన్ బాద గ్రామ సర్పంచ్ ఆత్మనిర్భర్ భారత్ మండల కన్వీనర్ నాగిరెడ్డి సతీష్ రావు తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.ముందుగా బిజెపి వ్యవస్థాపకుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్త చిట్టిబాబు మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆదేశానుసారం ఆత్మనిర్భర్ భారత్ సంకల్పాన్ని,ప్రతీ ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ నినాదంతో,బిజెపి నాయకులు



కార్యకర్తలు ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని తద్వారా దేశ స్వయం సంవృద్ధికి దోహద పడాలని కోరారు.అనంతరం అందరూ కలిసి ఆత్మనిర్భర్ భారత్ స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, గంగవరం మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి చంద్రరావు,రామచంద్రపురం పట్టణ బిజెపి అధ్యక్షుడు దునే శ్రీను,కాజులూరు బిజెపి మండల అధ్యక్షుడు పుణ్యవంతుల శివాజీ, ఆరెస్సెస్ నాయకులు బి.వి.బి.ఎల్.నారాయణ, రామచంద్రపురం నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జన సైనికుడి కుటుంబానికి జనసేన శ్రేణులు సమకూర్చిన ఆర్థిక సాయం అందజేసిన మర్రెడ్డి శ్రీనివాసరావు

తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. అక్టోబర్ 22..నిజం చెపుతాం న్యూస్...బిక్కవోలు మండలం ఆర్ఎస్ పేట గ్రామానికి చెందిన జన సైనికుడు బిట్టు ఇటీవల అకాల మరణం చెందారు. ఆయన కుటుంబానికి అండగా నియోజవర్గ జనసైనికులు, నాయకులు సమకూర్చినటువంటి లక్ష రూపాయలను నియోజకవర్గ ఇన్చార్జి మర్రెడ్డిశ్రీనివాసరావు బుధవారం బిట్టు తల్లికి అందజేసారు. ఈ సందర్భంగాశ్రీనివాసరావు మాట్లాడుతూ... బిట్టు లేని లోటు జనసేన పార్టీకి, ఆయన కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త రావాడ నాగు, మండల పార్టీ అధ్యక్షులు ఇందల వీరబాబు,గిరిజాల సత్తిబాబు ఎన్ ఆర్ కే



ప్రసాద్ రెడ్డి సొసైటీ అధ్యక్షుడు యానాల కొండయ్య,తిబిరిశెట్టి ఆదినారాయణ,బిక్కవోలు గ్రామ శాఖ అధ్యక్షులు తోట సతీష్ దేవస్థానం చైర్మన్ ముప్పిన వెంకటరమణ, జనసేన నాయకులు గుత్తుల శివ,కొండబాబు, వడ్లమూరు గోవిందరాజు, కర్రి శ్రీను,నూతంగి ప్రసాద్, ఆచంట వీర శంకర్, పెద్ద బుజ్జి, కళ్యాణ్ జన సైనికులు,కూటమి నాయకులు పాల్గొన్నారు

# సేవే సత్యం -సేవే నిత్యం పురస్కారాలు ప్రధానం చేసిన మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..అక్టోబర్ 22 నిజం చెపుతాం న్యూస్..నేటి సమాజంలో దాతృత్వం, సేవా గుణం కలిగి ఉండడం గొప్ప వరమని, ఆ దిశగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సామాజిక సేవలో ముందుకు సాగడం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ నిర్వహించిన సేవే సత్యం.. సేవే నిత్యం పురస్కార్ –2025 కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజసేవే పరమావధిగా భావిస్తూ ఎంతోమంది నిరుద్యోగులకు, వితంతువులకు, మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోసం జాబ్ మేళాలో నిర్వహించి తమ వంతు పాత్రను పోషిస్తున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు అందరికీ ఆదర్శం కావాలన్నారు. సమాజం నుంచి మనం ఏమి పొందామని కాకుండా సమాజానికి మనం తిరిగి ఏమి ఇచ్చాం అనే ఆలోచన గొప్పదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశయం పే బ్యాక్ టు ద సొసైటీ నినాదం అన్నారు. సమాజంలో నిరంతరం శ్రమిస్తూ తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తున్న వారిని గుర్తించి గౌరవించాలని ఈ అవార్డులు ప్రధానం చేయడం ఆనందకరమన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. సాటివారి కష్టాల్లో సహాయ పడటం లో ఉన్న సంతృప్తి మరి ఎక్కడా దొరకదు అన్నారు. రామచంద్రపురం నియోజవర్గం ప్రజలు రుణం తీర్చుకునే అవకాశం సామాజిక సేవల ద్వారా కలిగిందన్నారు. ఇకనుంచి ప్రతి ఏటా తన పుట్టినరోజున అక్టోబర్ 20న ఈ అవార్డుల ప్రధానోత్సవం కొనసాగిస్తామన్నారు.అందరినీ ప్రేమించు .. అందరినీ సేవించు .. ఎప్పుడూ సాయం చేయి.. ఎవరిని బాధించకు అనే మానవత్వపు సందేశాలతో ముందుకుసాగుతామని వెల్లడించారు. జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ రక్తసంబంధీకులు కూడా పట్టించుకోని ఈ రోజుల్లో సేవే కర్తవ్యం గా సొంత నిధులను వెచ్చించి



ఎంతోమందికి దారి చూపుతున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అందరికి ఆదర్శం అన్నారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ మాట్లాడుతూ.. ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తాము ఎప్పుడు అండగా ఉండి వెన్ను దన్నుగా నిలుస్తామన్నారు. సత్యం వాసంశెట్టి ట్రస్టు సేవలు నియోజవర్గ పేదలు పాలిట వరమన్నారు. అనంతరం సమాజానికి పలు రూపాల్లో సేవలు అందిస్తున్న ఐదుగురు ప్రతిభావంతులకు మంత్రి సుభాష్ చేతుల మీదుగా అవార్డుల ప్రధానోత్సవం చేసారు.అవార్డు గ్రహిత లైన రాజా కాకర్లపూడి నరసరాజు మాజీ మున్సిపల్ చైర్మన్, వెల్ల కామెర్ల మందును ప్రజలకు అందిస్తూ సేవలు అందిస్తున్న గుండుభోగుల లక్ష్మణరావు, నిరుపేదలకు తమ ట్రస్టు ద్వారా సేవలందిస్తున్న పోలిశెట్టి చంద్రశేఖర్ (జనసేన ఇన్చార్జి ), కొప్పిశెట్టి శ్రీకృష్ణ సాయి (రేవతి సైన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు), అంగవైకల్యాన్ని అధిగమించి మెగా డీఎస్సీలో ఉపాధ్యాయునిగా ఎన్నికైన కసిరెడ్డి సత్తిబాబును, ఆయనకు అన్నీ తానై నడిపించిన సోదరుడు సురేష్ ను అవార్డులతో మంత్రి సుభాష్ జ్ఞాపికలు,శాలువాతో మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజవర్గంలోని కూటమి పార్టీ నాయకులు పాల్గొని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు సభలో కొనియాడారు.

# ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు అవగాహన

కాకినాడ, అక్టోబర్ 22 (నిజం ప్రతినిధి): ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు కాకినాడ ట్రాఫిక్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక డిజిటల్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం బుధవారం కాకినాడ బాలాజీ చెరువు సెంటర్‌లోని పిఆర్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ ప్రాంగణంలో జరిగింది. ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడకం, ఈవ్ టీసింగ్, సైబర్ నేరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీడియోల రూపంలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను ట్రాఫిక్– 1 సిఐ ఎన్ రమేష్ వ్యవస్థ గురించి వివరించారు. మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ, కుటుంబ సభ్యులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన జరిగే ప్రమాదాలపై హెచ్చరించారు. జీబ్రా లైన్ లేని ప్రదేశాల్లో రోడ్డు దాటేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఉపయోగాలను వివరించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించరాదనీ, డ్రైవర్ పక్కన లేదా వెనుక భాగంలో కూర్చోరాదని విద్యార్థినులకు సూచించారు.బస్సుల ఫుట్‌పాత్ ప్రయాణం ప్రమాదకరమన్నారు.సీట్ బెల్ట్ లేకుండా, లేదా అధిక వేగంతో వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై వివరించారు.హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, సడన్ డోర్ ఓపెన్ చేయడం వలన జరిగే ప్రమాదాలను వివరించారు. అదేవిధంగా, విద్యార్థినులకు ఈవ్ టీసింగ్ మరియు మహిళల భద్రత అంశాలపై కూడా సిఐ రమేష్ విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాల గురించి కూడా విద్యార్థినులకు వివరించారు.ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లోన్ మోసాలు, ఆన్‌లైన్ జాబ్స్ పేరుతో జరిగే మోసాలు, డిజిటల్ అరెస్టులు వంటి అంశాలపై వివరణ ఇచ్చారు.అత్యవసర సేవల నంబర్లు 112, 1930, 1972 వినియోగం గురించి కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్–1 ఎస్సై పి.కిషోర్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ కు పూర్వ వైభవం తీసుకు వస్తాం

మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. మచిలీపట్నం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కు నూతన పాలక వర్గం పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తోందని బ్యాంక్ చైర్మన్ ఐ.దిలీప్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం అర్బన్ బ్యాంక్ కు ఎంతో చరిత్ర ఉందని అన్నారు.అయితే కాలక్రమేనా వైభవాన్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు.అందుకు గత ప్రభుత్వమే కారణమని విమర్శించారు.మాజీ మంత్రి,దివంగత నడకుదిటి నరసింహారావు కృషి ఫలితంగా అర్బన్ బ్యాంక్ అభివృద్దే పథంలో నడిచిందని గుర్తు చేశారు.ఖాతా దారుల సంఖ్య తోపాటు,డిపాజిట్లు కూడా ఎక్కువగా ఉండేవని తెలిపారు.అనేక కారణాలతో బ్యాంకు ప్రజల ఆదరణ కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు.కానీ నూతన పాలక వర్గం బ్యాంకుకు పూర్వ వైభవం తీసుకు రావటానికి అన్ని విధాలుగా కృషిచేస్తుందని స్పష్టం చేశారు.అంతే కాకుండా తిరిగి డిపాజిట్ల సేకరణతో పాటు ఖాతాదారుల సంఖ్య ను పెంచుతామని హామీ ఇచ్చారు.చక్కటి పాలక వర్గాన్ని ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ఎక్సైజ్



శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పనిచేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో పాలక వర్గం నూతన డైరెక్టర్ లు వేము కోటేశ్వర రావు, వంపు గడవల చౌదరి,నూకల రమాదేవి,సూరిశెట్టి హరికృష్ణ, గెల్లి అరుణకుమారి, పోతాబత్తుల పాండురంగారావు,బొర్రా శ్రీనివాస్,గుణ్ణం నాగరాజన్,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి లక్షరూపాయలు విరాళం

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధిఅక్టోబర్:22తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చేరువువీధి లో పునర్నిర్మాణంలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంనకు బలభద్రపురం గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు ద్వారంపూడి వెంకటరెడ్డి శ్రీమతి వీరయ్యమ్మ దంపతుల కుమారుడు సత్యనారాయణరెడ్డి చంటమ్మ దంపతులు శ్రీ అయ్యప్పస్వామి నూతన అలయంనకు ఒక లక్ష రూపాయలు(1,00000) విరాళంగా కమిటివారికి అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఆలయ నిర్మాణం దాతలు మరియు భక్తులు సహకారంతో సుందరంగా రూపుదిద్దుకుంటుందని,తొందరలోనే గ్రామ పెద్దలు, ప్రజలు,భక్తులు, నాయకులందరి సహకారంతో దేవాలయప్రతిష్ట కార్యక్రమం జరిపిస్తామనీ తెలియజేసారు.





# రాజన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సతీమణి

వేములవాడ,అక్టోబర్ 22, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ సతీమణి శ్రీమతి అపర్ణ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. వారికి ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామి అమ్మవార్ల వస్త్రాలు, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.



# కాకినాడ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్స్ పరిష్కరించండి






**- కాకినాడ కార్పొరేషన్లో కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు**

కాకినాడ, అక్టోబర్ 22 (నిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో పిలుపులో భాగంగా బుధవారం ఉదయం కాకినాడలో స్థానిక శారదా దేవి గుడి వద్దనున్న కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం కాకినాడ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు అధ్యక్షతన నిరసన ధర్నా జరిగింది. ఈ నిరసన ధర్నాకు ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం చులకనా భావంతో వ్యవహరిస్తుందని, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం వహిస్తుందని ఆయన అన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మృతి చెందిన, రిటైర్మెంట్ అయినా వారి స్థానంలో వారి కుటుంబీకులకే ఆప్కాస్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఇది వారసత్వపు హక్కు అని వాళ్ళ హక్కులను కాల రాస్తే సహించేది లేదని ఆయన అన్నారు. పెరుగుతున్న అధిక జనాభా కనుగొనగా సిబ్బందిని పెంచాలని సిబ్బందిని పెంచకుండా ఉన్న వారిపై పని భారం పెంచి శ్రమ దోపిడీ చేస్తున్నారని తక్షణమే అదనపు సిబ్బందిని పెంచాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు 11వ పిఆర్సి, బకాయి డీఏలు, ఎస్సార్లు పూర్తి చేయాలని, గత సమ్మెలో ఒప్పంద డిమాండ్స్ అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు కాలనీలు ఏర్పాటు చేయాలని, ఆప్కాస్ కార్మికులకు పదవీ విరమణ 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పెంచాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కనీస వేతనం 26 వేల రూపాయలు మంజూరు చేయాలని, కాకినాడ స్పెషల్ సానిటేషన్, టాయిలెట్ కార్మికులకు బకాయి జీతాలు చెల్లించాలని, వారిని ఆప్కాస్ లో విలీనం చేయాలని, జీతాల పెంచాలని ఆయన అన్నారు. కాకినాడ స్మార్ట్ సిటీ పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా ఉందని కాకినాడ కార్పొరేషన్ లో పనిచేయుటకు పనిముట్లు కొరత తీవ్రంగా ఉందని, మూట్లు కొరత తీర్చాలని,కార్మికులు నెలరోజుల పాటు పూర్తిస్థాయిలో పనిచేసిన బిల్లులు పెట్టడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, బిల్లులు సక్రమంగా పెట్టలేని కారణంగా కార్మికులు జీతాలు పూర్తిస్థాయిలో పడకుండా సగం సగం మాత్రమే పడుతున్నాయని ఆయన అన్నారు. కార్మికులకు జీతాలు సక్రమంగా రాకపోతే వారికి జీతాలు అధికారుల నుండి రికవరీ చేసి కార్మికులకు మంజూరు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ 14 సర్కిల్ ప్రతినిధులు కౌలు శ్రీనివాస్, రామకృష్ణ, బంగారు రాజేష్, బొబ్బిలి ఈశ్వరరావు, బండి అప్పన్న, దుర్గమ్మ, బండి హరి, నిమ్మకాయల ఈశ్వరరావు, సత్యనారాయణ, బండి హరికృష్ణ, సింగంపల్లి రమణ, నక్క అప్పన్న, నక్క లక్ష్మణ్ తదితర సభ్యుల పాల్గొన్నారు.

# పబ్లిక్ పార్కులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించకండి

**- పార్కుల్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి%- %సిపిఐ డిమాండ్.**



కాకినాడ, అక్టోబర్ 22 (నిజం ప్రతినిధి): కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ రూరల్ పరిధిలో ఉన్న 9 పబ్లిక్ పార్కులను ప్రైవేటీకరణ చేయుటకు రంగం చేస్తున్న ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ పత్రిక ప్రకటన చేశారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడలో ఉన్న తొమ్మిది పార్కులను ప్రైవేటు వ్యక్తులుగా అప్పగించాలని ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ గారు వెనక్కి తీసుకోవాలని ,ప్రవేట్ వ్యక్తులుగా అప్పగించడం వల్ల పార్కులకు టికెట్లు ఏర్పాట్లు చేసి ప్రజలను నిలువు దోపిడీ చేస్తారని, ప్రైవేట్ వ్యక్తులు సొంత లాభార్జన కొరకు వ్యాపారాలు పెడతారని, ప్రభుత్వంలోనే కొనసాగించాలని , పార్కులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలనే ఆలోచన మానుకోవాలని లేకుంటే ప్రజా ఉద్యమాలు చేపడతామని ప్రసాద్ అన్నారు. పార్కుల అభివృద్ధికి కోట్లాది రూపాయల స్మార్ట్ సిటీ నిధులు మంజూరైన ఇప్పటికీ పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని,కులాయి చెరువు పార్క్ పబ్లిక్ స్థలంలో కోట్లాది రూపాయల నిధులతో ఫ్యాబ్రిన్ ఫంక్షన్ హాలు కట్టి ప్రైవేట్ వ్యక్తులు అప్పగించడం జరిగిందని, ప్రైవేట్ వ్యక్తులు ఆ ఫంక్షన్ హాల్ నుండి కొన్ని కోట్లు సంపాదిస్తున్నారని,స్థలం ప్రభుత్వానిది, నిధులు ప్రభుత్వానిది, నడిపేది ప్రైవేట్ వ్యక్తులు లక్షలాది రూపాయలు అద్దెలు వసూలు చేసుకుంటూ కార్పొరేషన్ కు ఆదాయానికి గండి కొడుతున్నారని, నిధులు ఏమవుతున్నాయో అర్థం కావడం లేదని, వచ్చిన నిధులతో ఎక్కడ అభివృద్ధికి నోచుకోలేదని, ప్రైవేట్ వ్యక్తులను పెంచి పోషిస్తున్నారని ఆయన అన్నారు. ఇట్ ఫుడ్ స్ట్రీట్ పేరుతో పి.ఆర్ .కాలేజీ రోడ్లో ప్రభుత్వ నిధులతో స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడంతో దళారులు బాగుపడుతున్నారని, వీధి వ్యాపారాలు చేసే వారు కష్టాల పాలవుతున్నారని, రోజువారి వద్ద నుండి వందలాది రూపాయలు వసూలు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని, దానివల్ల కార్పొరేషన్ కొచ్చిన ఆదాయం ఏమవుతుందని ఆయన అన్నారు. అలాగే పబ్లిక్ పార్కులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే వ్యాపారాలకు నిలయం అవుతుందని, దీనివల్ల కొందరు వ్యక్తులు లాభం పొందుతారని, పార్కు వచ్చే ప్రజల ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో పార్కుల అభివృద్ధి చేయాలి, వాటికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రైవేట్ వ్యక్తులుగా అప్పగిస్తే పార్కులో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని ప్రసాద్ అన్నారు.

# రైతులు పండించిన చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

**- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి, మద్దతు ధర పొందాలి**
**- రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లకు రూ. 20 వేల కోట్లు వెచ్చిస్తున్నాం..**
**- రైతులకు అందుబాటులో కేంద్రాల ఏర్పాటు**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

చందుర్తి అక్టోబర్ 22(నిజం న్యూస్):రైతులు పండించిన చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. చందుర్తి మండలం సనుగులలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, బుధవారం ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్ లో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 240 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు. రైతులు అధికారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని, తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు.రైతులకు వారికి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని విప్ తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



**రూ. 20 వేల కోట్ల రుణమాఫీ..**

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం రూ. 20 వేల కోట్ల రుణమాఫీ చేసిందని వెల్లడించారు. నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేశామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని విప్ గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని, రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణకు అందరి సలహాలు, సూచనల మేరకు ముందుకు వెళ్తున్నామని వివరించారు. రాజన్నకు విశేష పూజలు, భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు%ౌ



# అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వ విప్ ని కలిసిన రైతు సంక్షేమ మండల శాఖ అధ్యక్షులు, ఫ్యాక్స్ చైర్మన్

చందుర్తి అక్టోబర్ 22(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలో అభివృద్ధికి సహకరించాలని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, అన్ని కుల సంఘాల అధ్యక్షులు కలిశారు. ఈ సందర్భంగా చందుర్తి గ్రామంలో రైతులు వడ్లు ఆరబోయడానికి 20 ఎకరాల స్థలం అదేవిధంగా ప్రాథమిక సహకార సంఘం ద్వారా మరియు ఐకెపి ద్వారా రెండు కొనుగోలు కేంద్రాలు రైతుల కోసం ఏర్పాటు చేయాలని మరియు గ్రామంలో సెంట్రల్ లైటింగ్ మినీ క్రికెట్ స్టేడియం తో పాటు మోత్కరావుపేట రోడ్డును పూర్తి చేయలని కోరగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, తిప్పని శ్రీనివాస్, సుద్దాల నరసయ్య మండల రజక సంఘం అధ్యక్షులు మాల సంఘం అధ్యక్షులు బత్తుల శీను,



నేరెళ్ల దేవయ్య, మోత్కుపల్లి శిరిడి మల్లేశం, దేవయ్య, బత్తుల వసంతరావు, లక్కర్సు రాజేశం, మగ్రి చిన్న రాములు, మోతుకు తిరుపతి, మగ్రి రెడ్డి, బత్తుల వంశీ, బత్తుల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల సంస్కరణ వారవోత్సవాలలో భాగంగా చందుర్తి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

చందుర్తి అక్టోబర్ 22(నిజం న్యూస్): పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాలలో భాగంగా చందుర్తి పోలీస్ స్టేషన్లో బుధవారం సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ఆవరణను చూపిస్తూ పోలీసుల విధులు, సిబ్బంది పనితీరు ఫిర్యాదు, కేసుల నమోదు తదితర విషయాలను విద్యార్థులకు తెలియజేశారు.... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పోలీసుల ప్రాణ త్యాగాల వల్లే ఈరోజు మనం ఎంతో ప్రశాంత జీవనం గడుపుతున్నామని అన్నారు.... సమాజంలో పోలీసుల పాత్ర వెలకట్ట లేనిదని శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు... విద్యార్థులు కష్టపడి



చదువుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు... ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చలో రాజ్ భవన్ ముట్టడి..

**- రాజన్న సిరిసిల్ల బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ పిలుపు**



వేములవాడ,అక్టోబర్ 22,(నిజం చెపుతాం)తేదీ:23/10/2025 గురువారం రోజున తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుని పిలుపుమేరకు రాజభవన్ ముట్టడి కార్యక్రమానికి బీసీలంతా తరలివచ్చి విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రిజర్వేషన్లు అమలయే దిశగా పోరాటం చేయాల్సిన అవసరం ఉంది కనుక కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతూ జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్, మొగిలి కరుణాకర్, పార్వతి మహేష్, నూనె మల్లేశం, నక్క కొమురయ్య, వాసం మల్లేశం, శీలం శ్రీనివాస్, బండారి గవాస్కర్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి ఓపెన్ జిమ్ ఏర్పాట్లు..

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 22 (నిజం చెపుతాం)ఆత్మకూరు మండల కేంద్రంలోని పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ఉన్న పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. పార్కులో ఓపెన్ జిమ్ కు కావలసిన వస్తు సామాగ్రిని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కలెక్టర్కు తెలియజేశారు. త్వరలోనే ప్రారంభించి, ప్రజల వినియోగానికి వచ్చేలా ఏర్పాట్లు చేయాలని



కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయధికారి ఆంజనేయులు గౌడ్, సివిల్ సప్లై అధికారి, కాశీ విశ్వనాథ్, డీసీ ఓ రాణి, తహసీల్దార్ చాంద్ పాషా, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీదు బండ నివాసంలో మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పూలమాలలతో బ్యాండ్ సప్పులతో ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆటో యూనియన్ వారికి యూనిఫామ్ అందజేసిన అనిల్ కుమార్ యాదవ్. అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నా జన్మదిన సందర్భంగా విచ్చేసిన మహిళలకు పార్టీ కార్యకర్తలకు అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు, నా వెంటే ఉండే ప్రజలందరికీ ఉ ండే ప్రజలందరికీ నేను మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని ఈ సందర్భంగా మాటిస్తున్నాను. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్,మహేష్ యాదవ్, రోనిత యాదవ్,శామ్యూల్ కార్తీక్, గాఫర్, ముక్రమ్, నగేష్, నరేష్, పవన్, శ్రీకాంత్, అలీ, బేరి రాంచందర్ యాదవ్,పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.







# కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ శనగ విత్తనాలను ప్రతి రైతూ సద్వినియోగం చేసుకోవాలి

అక్టోబర్ 22 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.ఈ రోజు ముధోల్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయం నందు బాసర మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ ఎన్.ఎఫ్.ఎస్.ఎం లో భాగంగా యాసంగి పంట కోసం సబ్సిడీపై శనగ ఎన్ బి ఈజీ 47 వెరైటీ విత్తనాలు పంపిణీ ప్రారంభించిన ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్



# సన్న,దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలి





**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 22 (నిజం చెపుతాం) బుధవారం జిల్లా కలెక్టర్ ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల రైతు వేదికలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025-26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఎఫ్ ఏ క్యూ ప్రమాణాల ప్రకారం ఉన్న ధాన్యాన్ని గుర్తించేలా కొనుగోలు కేంద్రం ఇంచార్జిలు అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సన్న, దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి పీపీసీ లో నిర్దేశించిన రిజిస్టర్లు నిర్వహించాలన్నారు. రైతులు పీపీసీ కి ధాన్యం ఎప్పుడు తెచ్చారు, ధాన్యం తేమ ఎప్పుడు ఎంత ఉంది అనేది రిజిస్టర్లలో రాసుకోవాలన్నారు. వర్షాలు వస్తే ఇబ్బందులు లేకుండా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ట్రైనింగ్ తీసుకున్న ఇంచార్జి లు, ఆపరేటర్ లు మాత్రమే సెంటర్ లలో కనిపించాలని, వేరే వ్యక్తులు ఉండడానికి వీల్లేదని ఆదేశించారు. హార్వెస్టర్లతో మాట్లాడి పంటలో గింజ పక్వానికి వచ్చినపుడే కోతలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ముదిగొండ మండల క్రీడల ఛాంపియన్ బాణాపురం ప్రభుత్వ పాఠశాల

పాలేరు, బాణాపురం. ( నిజం చెపుతా న్యూస్ ) అక్టోబర్ 22. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ముదిగొండ 2025-26 మండల స్థాయి క్రీడా పోటీలు స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ క్రీడల్లో 14 పాఠశాలకు చెందిన క్రీడా జట్లు పాల్గొనడం జరిగింది. జడ్.పి.హెచ్.ఎస్ బాణాపురం పాఠశాల విద్యార్థులు కబడ్డీ, ఖో -ఖో, వాలీబాల్ క్రీడల్లో పాల్గొని అత్యంత ప్రతిభ చూపి 08 విభాగాల్లో పతకాలు సాధించి ముదిగొండ మండల క్రీడల ఓవరాల్ ఛాంపియన్ గా నిలవడం జరిగింది.

1) .సినియర్ గర్ల్స్ ఖో -ఖో - విన్నర్.
2). సీనియర్ గర్ల్స్ వాలీబాల్ - విన్నర్.
3). జూనియర్ గర్ల్స్ ఖో -ఖో - రన్నర్.
4).జూనియర్ గర్ల్స్ వాలీబాల్ - విన్నర్.
5).జూనియర్ బాయ్స్ ఖో -ఖో - రన్నర్.
6). జూనియర్ బాయ్స్ వాలీబాల్ - విన్నర్.
7). సీనియర్ బాయ్స్ ఖో -ఖో - విన్నర్.
8). సీనియర్ బాయ్స్ వాలీబాల్ - రన్నర్.

బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ముదిగొండ సబ్ ఇన్స్పెక్టర్ హరిత ముఖ్య అతిథులుగా విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడలకు కన్వీనర్ వెంకటరామిరెడ్డి, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ (పి. డి) మరియు మండల



పీ.డీలు పాల్గొనడం జరిగింది.నిత్య సాధన, ఉత్తమ క్రీడా శిక్షణ మరియు క్రమశిక్షణ తో 2018 నుండి నేటి వరకు క్రీడా పోటీల్లో తమ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. ప్రతి సంవత్సరం చాంపియన్లుగా నిలుస్తున్నారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల స్థాయి క్రీడా పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్లుగా నిలిచిన సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి , ఫిజికల్ డైరెక్టర్ వి. శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి విజయాలు సాధించి పాఠశాలకు మరియు గ్రామానికి మరింత మంచి పేరు తీసుకురావాలని వారు విద్యార్థులను ఆకాంక్షించారు.

# రాష్ట్రంలోని అన్ని రహదారులపై రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**

పాలేరు, (నిజం చెపుతాం న్యూస్ ) అక్టోబర్ 22.తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈరోజు అనగా బుధవారం సాయంత్రం 5 గంటలలోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారుసీఎం ఆదేశాలతో తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆకస్మిక ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతల్లో వినియోగించుకోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీవోలకు సూచించారు. చెక్‌పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీవో కార్యాలయాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి



భద్రపరచాలని ఆదేశించారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

అక్టోబర్ 22 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.ఈ రోజు కుంటాల మండల కేంద్రంలోని మరియు లోకేశ్వరం మండలం కేంద్రంలో మార్కెట్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్ని ప్రారంభించిన ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ గారులి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు శ్రమించి పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని, కనీస మద్దతు ధర క్వింటాల్ కు



2400 చొప్పున, రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఆయన కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు.

# తుని బాలిక ఘటనపై ఎంపీ సానా సతీష్ బాబు ఆగ్రహం

కాకినాడ, అక్టోబర్ 22 (నిజం ప్రతినిధి): కాకినాడ జిల్లా తుని రూరల్ గురుకుల పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థినిపై తాటిక నారాయణరావు అనే వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడిన ఘటనపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన పై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఒక ప్రకటన విడుదల చేస్తూ తుని ఘటన తనను ఎంతగానో కలిచివేసిందన్నారు వేసింది అన్నారుతునిలోని సంబంధిత అధికారులను సంప్రదించి సంఘటనపై పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. అలాగే జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తో



కూడా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని సూచించారు.నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని, ఎంతటి వారైనా సరే ఉపేక్షించరాదని ఎంపీ సానా సతీష్ బాబు అధికారులను ఆదేశించడం జరిగిందన్నారుబాలికకు మానసిక ధైర్యం కల్పించేలా కౌన్సిలింగ్ అందించాలని అధికారులను ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో ఎంపీ మాట్లాడుతూ – “ఇలాంటి ఘాతుక చర్యలకు పాల్పడే ఎవ్వరినీ కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని. కఠినమైన చర్యలు తప్పవు” అని స్పష్టం చేశారు.